RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

## విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 150 పేజీలు - 08 వెల - 02/- బుధవారం 23 ఏప్రిల్ 2025



## హిరోషిమాను సందర్శించిన తెలంగాణ బృందం

– పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై చర్చ

**అక్షర వేదం/హైదరాబాద్, ఏప్రిల్ 22:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు నేతృత్వంలోని తెలంగాణ అధికారుల బృందం జపాన్‌లోని హిరోషిమా ప్రి ఫెక్చర్(రాష్ట్ర ప్రభుత్వం)ను సందర్శించింది. ఈ సందర్భంగా హిరోషిమా డిప్యూటీ గవర్నర్‌తో సమావేశమయ్యారు. రెండు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హిరోషిమా ప్రభుత్వ ఆతిథ్యానికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శాంతితో పాటు సాంకేతిక పురోగతిలో హిరోషిమా ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు సాధించిందని అన్నారు. తెలంగాణ కూడా కొత్త ఆవిష్కరణలు, సుస్థిర విధానాలు, శాంతి యుత వాతావరణానికి కట్టుబడి ఉందని అన్నారు. ఈ సందర్భ ంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ, హిరోషిమా కలిసి పని చేయగలిగే రంగాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. వ్యర్థాల నుంచి ఇంధనం లాంటి క్లీన్ టెక్నాలజీ, మున్సిపాలిటీల్లో వ్యర్థాల ప్రాసెసింగ్, మురుగు నీటి శుద్ధి, పునరుత్పాదక విద్యుత్తు ప్రాజెక్టులు, అర్బన్ ఇన్నోవేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హైదరాబాద్లో విపత్తుల నివారణ డిజైన్లు, భూగర్భ మెట్రో ఇంజనీరింగ్, స్మార్ట్ సిటీ సొల్యూషన్స్, పారిశ్రామిక సహకారం, ఎలక్ట్రిక్ వాహనాలు, ఎలక్ట్రానిక్స్, అధునాతన ఉత్పత్తుల తయారీకి హిరోషిమా– తెలంగాణ ఆటోమోటివ్ అండ్ మొబిలిటీ కారిడార్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలను ప్రస్తావించారు. వీటితో పాటు విద్య, సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు, హిరోషిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో తెలంగాణలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల మధ్య సంబంధాలు, పరిశోధనలకు సహకారం, తెలంగాణ సంస్కృతి, శాంతి, పర్యాటకం, పీస్ పార్క్, సాంస్కృతిక ప్రదర్శనలు, బౌద్ధ వారసత్వానికి సహకరించాలని కోరారు.




## కాశ్మీర్‌లో పేట్రేగిన ముష్కరులు

- కాల్పుల్లో 27 మంది పర్యాటకులు మృతి
- మరో 20 మంది పరిస్థితి విషమం

**అక్షర వేదం/శ్రీనగర్, ఏప్రిల్ 22:** జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి పేట్రేగిపోయారు. హిందూ పర్యాట కులు లక్ష్యంగా జరిపిన కాల్పుల్లో 27మంది బలయ్యారు. అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో పర్యటకులే లక్ష్యంగా దాడులకు తెగబడ్డారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో విహారానికి వచ్చిన వారిపై పాశవిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో 27 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా.. మరో 20 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో జమ్మూకశ్మీర్‌లో అతిపెద్ద ఉగ్ర ఘటన ఇదేనని ముఖ్యమంత్రి

వివరాలు 2లో




## సివిల్స్‌లో మెరిసిన తెలుగు తేజాలు

**అక్షర వేదం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 22:**సివిల్స్ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు సత్తా చాటారు. ఎట్టబోయిన సాయి శివానికి 11వ ర్యాంకు వచ్చింది. ఇక బన్నా వెంకటేశ్ 15వ ర్యాంకు సాధించాడు. అభిషేక్ శర్మకు 38వ ర్యాంకు, రావుల జయసింహారెడ్డికి 46వ ర్యాంకు, శ్రవణ్‌కుమార్ రెడ్డికి 62వ ర్యాంకు, సాయి చైతన్య జాదవ్‌కు

వివరాలు 2లో

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

- మరోమారు సత్తా చాటిన అమ్మాయిలు
- ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత
- సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు
- ఫలితాలు విడుదల చేసిన మంత్రి భట్టి



**అక్షర వేదం/హైదరాబాద్, ఏప్రిల్ 22:** తెలంగాణ ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు విడుదలయ్యాయి. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్‌లో అమ్మాయిలు సత్తా చాటారు. ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలికలు 73.83 శాతం, బాలురు 57.83 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ పరీక్షలకు 4,88,430 మంది హాజరు కాగా 3,22,191 మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, బాలికలు 74.21 శాతం, బాలురు 57.31 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ పరీక్షలకు 5,08,582 మంది హాజరు కాగా, 3,33,908 మంది ఉత్తీర్ణత సాధించారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫిలాలు విడదల చేశారు. గతం కన్నా ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఈ సారి ఇంటర్ ఫలితాలలో

వివరాలు 2లో

## తెలంగాణలో ముదురుతున్నా ఎండలు



### కొందరు రేవంత్ సైన్యంలా

## పనిచేస్తున్నారు

☛మూడేళ్లలో మళ్లీ అధికారంలోకి వస్తాం☛అప్పుడు తప్పు చేసిన వారిని వదిలిపెట్టం☛లగచర్ల బాధితులకున్యాయం చేయాలి☛లేదంటే మరోమారు సుప్రీంను ఆశ్రయిస్తాం☛మీడియా సమావేశంలో కెటిఆర్ హెచ్చరిక



**అక్షర వేదం/హైదరాబాద్, ఏప్రిల్ 22:** కొందరు పోలీసులు రేవంత్ టీమ్‌లాగా పనిచేస్తున్నారని మాజీమంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ వ్యవహార శైలిని, పోలీసుల తీరును ఎన్‌హెచ్ ఆర్‌సీ తీవ్రంగా తప్పుబట్టింది. ఎన్‌హెచ్‌ఆర్‌సీ నివేదిక తర్వాతైనా రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి. బాధ్యులైన పోలీసులను సర్వీసు నుంచి తొలగించాలి. లేదంటే సుప్రీం కోర్టును ఆశ్రయి స్తాం. హైకోర్టు స్టే ఇచ్చినా భూసేకరణ చేస్తు న్నారని తెలిసింది. దానిని వెంటనే నిలిపి వేయాలి. మూడేళ్లలో మా పార్టీ అధికారంలోకి వస్తుంది. అతి చేసే అధికారులపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని కేటీ–ఆర్ అన్నారు. లగచర్ల ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. గిరిజనుల పట్ల జరిగిన అన్యాయాన్ని, పోలీసుల ప్రవర్తనను, రాష్ట్ర ప్రభుత్వ తీరును ఆయన తీవ్రంగా విమర్శించారు. లగచర్ల గ్రామస్తుల హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాడుతుందంటూ ఢంకా మోగించారు. బీఆర్ఎస్ బహిరంగ సభ కోసం లగచర్ల గిరిజన ఆడబిడ్డలు స్వచ్ఛందంగా లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఇది రాజకీయ సభలకు సాధారణంగా లభించే విరాళం కాదు, వారి ఆత్మబలమైన సంకేతం. బీఆర్ఎస్ లాంటి పార్టీ మాకు అండగా ఉంది కాబట్టే మేము ఈ సహాయం చేస్తున్నాం అని ఆడబిడ్డలు పేర్కొనడం విశేషం. ప్రభుత్వం 40 మంది లగచర్ల రైతులను అరెస్టు చేసి జైళ్లలో చిత్రహింసలకు గురిచేసిందని కేటీఆర్ ఆరోపించారు.

వివరాలు 2లో



## ప్రభుత్వ ప్రాధాన్యలను గుర్తించి పనిచేయండి

- భూభారతి చట్టం అమలు బాధ్యత కలెక్టర్లదే
- ఇందిరమ్మ ఇళ్లను తక్షణం పూర్తి చేయించండి
- కలెక్టర్లను ఆదేశించిన మంత్రి పొంగులేటి

**అక్షర వేదం/హైదరాబాద్, ఏప్రిల్ 22:** ప్రభుత్వ ఆలోచన లు, ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వానికి

వివరాలు 2లో



## ఉగ్రవాదుల దాడిపై ప్రధాని ఆరా..

- జమ్ముకశ్మీర్‌కు హోంమంత్రి అమిత్ షా

## నేడు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక

☛మజ్లిస్, బిజెపి మధ్యే పోటీ
☛భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు



**అక్షర వేదం/హైదరాబాద్, ఏప్రిల్ 22:** హైదరా బాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధమైంది. బుధవారం 23న జీహెచ్ఎంసీలో హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరగనుంది. ఈఎన్నికకు సంబం ధించి 25న కౌంటింగ్ చేసి ఫలితాల ప్రకటి స్తారు. జీహెచ్ఎంసీ ప్రధాన

వివరాలు 2లో

## సివిల్స్‌లో మెరిసిన తెలుగు తేజాలు

(మొదటి పేజీ తరువాయి)

68వ ర్యాంకు, ఎన్ చేతనరెడ్డికి 110వ ర్యాంకు, చెన్నంరెడ్డి శివగణేష్ రెడ్డికి 119వ ర్యాంకు వచ్చాయి.అయితే ఈసారి టాప్-10 జాబితాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు ఒక్కరు కూడా లేరు. శక్తి దూబే అనే అభ్యర్థికి ఫస్ట్ ర్యాంకు వచ్చింది. ఆ తర్వాత హర్షిత గోయెల్, డోంగ్రే అర్చిత్ పరాగ్, షా మార్గి చిరాగ్, ఆకాశ్ గార్గ్, కోమల్ పూనియా వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు ర్యాంకులు సాధించారు. ఆయుషి బన్సల్, రాజ్‌కృష్ణ ఝా, ఆదిత్య విక్రమ్ అగర్వాల్, మయాంక్ త్రిపాఠిలు వరుసగా 6 నుంచి 10 ర్యాంకులు దక్కించుకున్నారు.కాగా కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో మొత్తం 1056 ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ తదితర పోస్టుల భర్తీకి గత ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 16న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. అందులో అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 20 నుంచి 29వ వరకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. మెయిన్స్‌లో సత్తాచాటిన వారికి జనవరి 7 నుంచి ఏప్రిల్ 17 వరకు దశల వారీగా పర్సనల్ ఇంటర్వ్యూలు చేశారు.తాజాగా తుది ఫలితాలను ప్రకటించారు. మొత్తం 1,009 మందిని యూపీఎస్సీ ఎంపిక చేయగా జనరల్ కేటగిరీలో 335 మంది, ఈడబ్ల్యూఎస్ నుంచి 109 మంది, ఓబీసీ నుంచి 318 మంది, ఎస్సీ కేటగిరీలో 160 మంది, ఎస్టీ కేటగిరీ నుంచి 87 మంది చొప్పున ఉన్నారు.

## నేడు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయంలోనే పోలింగ్, కుటింగ్ కు ఏర్పాట్లు- చేశారు. ఎన్ని కకు ఎక్స్ అఫిషియో సభ్యులు, కార్పొరేటర్లకు రెండు వేరువేరు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు- చేశారు. ఎంఐఎం, బీజేపీ పార్టీల మధ్య జరగ నున్న ఎమ్మెల్సీ పోటీ జరగనుంది.. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగనున్నారు.. ఎన్నికలో మొత్తం ఓటర్లు సంఖ్య 112.. అందులో కార్పొరేటర్ల సంఖ్య 81.. ఎక్స్ ఆఫీషియో సభ్యుల సంఖ్య 31 ఉంది.పార్టీల వారిగా బలాబలాలు చూస్తే.. ఎంఐఎంకు 41 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 50 మంది ఓటర్లు ఉన్నారు. బీజేపీకి 18 కార్పొరేటర్లు, 6 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓట్లు ఉన్నాయి. కాంగ్రెస్ కు ఏడుగురు కార్పొరేటర్లు, ఏడుగురు ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 14 మంది ఉండగా.. బీఆర్‌ఎస్‌కు15 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓటర్లు ఉన్నారు. సరిపడ సంఖ్య బలం లేకున్నా తొలిసారి హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచింది బీజేపీ.. 22 ఏళ్ళ తర్వాత హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ జరగనుంది.

## తెలంగాణలో ముదురుతున్నా ఎండలు

● 45 డిగ్రీలకు చేరుతుందని హెచ్చరిక



**అక్షర వేదం/హైదరాబాద్, ఏప్రిల్ 22:** తెలంగాణలో ఎండలు ముదురుతున్నాయి. వరుసగా ఎండల తీవ్రత పెరిగింది. ఉష్ణో గ్రతలు ఠారెత్తిస్తున్నాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్‌లను జారీ చేసింది. ఈ నెల 23న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు రెడ్ అలర్ట్, ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ జారీ చేసింది. ఈ నెల 24, 25 తేదీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు, ఉమ్మడి నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇవాళ, రేపు, ఎల్లుండి వడగాలులు వీచే అవకాశం ఉంది.ప్రజలు అప్రమత్తంగా ఉండా లని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వృద్ధులు, పిల్లలు బయటకు రావొద్దని సూచించింది. రేపటు నంచి 3 రోజుల పాటు- 45 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

## పొన్నాల ఇంట్లో చోరీ కేసు ఛేదన

**- దొంగతనం చేసిన యూపివాసుల పట్టివేత**

**అక్షర వేదం/హైదరాబాద్, ఏప్రిల్ 22:** మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఇంట్లో చోరీ కేసును ఫిలింనగర్ పోలీసులు ఛేదించారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకోగా, మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు. జనవరి 10వ తేదీన మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఇంట్లో చోరీ జరిగిన విషయం తెలిసిందే. కేసు నమోదు చేసుకున్న ఫిలింనగర్ పోలీసులు నిందితులు ఉత్తరప్రదేశ్ కి చెందిన వారిగా గుర్తించారు. యూపీకి చెందిన రాజ్ కుమార్ పాండాతో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు, మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్92లో పొన్నాల లక్ష్మయ్య తన సతీమణి అరుణాదేవి నివాసం ఉంటు-న్నారు. జనవరి 10న సమీపంలో ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయానికి వెళ్లి వచ్చారు. మరుసటి రోజు ఉదయం బెడ్రూమ్ తలుపులు, కబోర్డు తెరిచి ఉన్నట్లు- గుర్తించారు. అల్మారాలో భద్రపరిచిన రూ.10లక్షల బంగారు ఆభరణాలు, రూ.1.5 లక్షల నగదు కనిపించకపో వడంతో అరుణాదేవి ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## కాశ్మీర్‌లో పెట్రేగిన ముష్కరులు

(మొదటి పేజీ తరువాయి)

ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో బైసరన్ ప్రాంతంలో ఉన్న దాదాపు 40 మంది పర్యటకులను అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఉగ్రవాదులు ఒక్కసారిగా చుట్టుముట్టారు.విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడ్డారు. దీంతో కొంతమంది అక్కడికక్కడే కుప్పకూలగా.. అనేక మంది తీవ్ర గాయాలపాలయ్యారు. రక్తపు మడుగులో పడిఉన్న మృతదేహాలతో స్థానికంగా భీతావహ వాతావరణం నెలకొంది. తమ వారిని కాపాడాలంటూ పలువురు విజ్ఞప్తి చేస్తున్న దృశ్యాలు బయటకు వచ్చాయి. ఈ ప్రాంతానికి కేవలం కాలిన డకన లేదా గుర్రాలపై మాత్రమే చేరుకునే అవకాశం ఉండటంతో బాధితులను తరలించడం కష్టమైంది. బైసరన్‌లో కాల్పుల శబ్దం వినిపించడంతో వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి తరలివెళ్లాయి. గాయపడిన వారిని హెలికాప్టర్ ద్వారా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే స్థానికులు గుర్రాల సాయంతో పలువురిని తీసుకెళ్లినట్లు సమా చారం. తొలుత మృతుల సంఖ్య తక్కువగానే ఉన్నట్లు పేర్కొన్నప్పటికీ.. ప్రస్తుతం 27కి చేరినట్లు తెలుస్తోంది. గాయపడిన వారిలో మరికొందరి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు.. కాల్పుల ఘటనతో పహల్గాం వీధులు నిర్మానుష్యంగా మారాయి. పర్యటకులు సైతం సురక్షిత ప్రాంతా లకు తరలివెళ్లినట్లు తెలిసింది. 38 రోజుల పాటు కొనసాగే అమర్ నాథ్ యాత్ర జులై 3 నుంచి ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా లక్షల మంది యాత్రికులు రెండు మార్గాల్లో ఇక్కడకు చేరుకుం టారు. అనంత్‌నాగ్ జిల్లాలో పహల్గాం మార్గంలోనే 48 కి.మీ మేర ఉండగా.. 14కి.మీ మార్గం గండేర్బల్ జిల్లా నుంచి ఉంటు ంది. పర్యటకులపై ఉగ్రవాదులు దాడికి తెగబడటం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే ఈ ఘటనపై ప్రధాని మోడీ హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడారు. అమిత్ షా ఉన్నతస్థాయి విచారణ చేపట్టారు. అనంతరం ఆయన ఘటనా స్థలికి బయలు దేరారు.

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

బాలికలదే హవా కొనసాగింది. 9.5 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాశారు. గత నెల 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ నిర్వహించారు. ఇంటర్ ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. మొత్తం 9.97లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఇక రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు సంబంధించిన వివరాలను ఇంటర్ బోర్డు వెల్లడించింది. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో మేడ్చల్ జిల్లా 77.21 శాతంతో మొదటి స్థానంలో.. 48.43 శాతంతో మహబూ బాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచాయి. ద్వితీయ సంవత్సరంలో ములుగు జిల్లా 80.12 శాతంతో టాప్‌లో ఉండగా.. కామారెడ్డి జిల్లా 54.93శాతంతో చివరి స్థానంలో నిలిచింది. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలను డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కలిసి విడుదల చేశారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇంటర్ పాసైన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేసారు. భవిష్యత్‌లో కూడా విద్యార్థులంతా వారి ఉన్నత విద్య కోసం ఇంకా అడుగులు ముందుకు వేయాలని, వారి జీవితాల్లో అత్యుతన్నత స్థానాకలు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నటలు వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా జపాన్ పర్యటనలో ఉండి.. వారు నా ద్వారా ఈ సందేశాన్ని ఇవ్వాలని ప్రత్యేకంగా చెప్పారు. విద్యార్థులందరికీ సీఎం రేవంత్ తరపున అభినందనలు.. వారి భవిష్యత్ కోసం విద్యాశాఖ నిరంతరం పని చేస్తుందని సీఎం స్పష్టంగా తెలియజేయాలని కోరారు. విద్యార్థులందరికీ దగ్గరుండి బోధించిన అధ్యాపకులకు, పారదర్శకంగా ఫలితాలు ప్రకటించిన బోర్డుకు హృదయ పూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాని తెలుపుతూ భట్టి తన ప్రసంగాన్ని ముగించారు. ఇంటర్ పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించామని బోర్డు కార్య దర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. 19 కేంద్రాల్లో పేపర్ల వాల్యూయే షన్ చేపట్టామన్నారు. రీ వెరిఫికేషన్, రీ కౌంటింగ్‌కు వారం గడువు ఇస్తున్నట్లు- చెప్పా రు. మే 22 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపా రు. రీ వెరిఫికేషన్‌కు రూ.600, రీ కౌంటిం గ్‌కు రూ.100 ఫీజుగా నిర్ణయించినట్లు చెప్పారు. ఏప్రిల్ 23 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రీకౌంటింగ్‌కు పేపర్‌కు రూ. 100 చొప్పున, రీవెరిఫికేషన్‌కు పేపర్‌కు రూ. 600 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఇదిలావుంటే ఇంటర్ పరీక్షల ఫలితాల విడుదల కోసం ముగ్గురు మంత్రులు రావడం, వారు కలిసి విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా విద్యాశాఖ మంత్రి ఇంటర్ ఫలితాలను విడుదల చేస్తారు. విద్యామంత్రి లేని కారణం గా డిప్యూటి సిఎం భట్టి విక్ర మార్క ఫలితాలు విడుదల చేస్తారని ముందే ప్రకటించారు. మంత్రి లేకుంటే ఉన్నత విద్యాశాఖ కార్య దర్శి లేదా సంబంధింత ఇంటర్మీ డియట్ బోర్డు కార్యదర్శి ఫలితా లను ప్రకటించడం ఆనవాయితీ. అయితే విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న సీఎం జపాన్ పర్యటనలో ఉన్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం, మరో ఇద్దరు మంత్రులు కలిసి ఫలితాలను విడుదల చేయడంపై సర్వత్రా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క ఇంటర్ పరీక్ష ఫలితాల కోసం ఇంత హంగామా అవసరమా అని అసహనం వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీ- సీఎం ఫలితాలను విడు దల చేస్తారని ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. అది కూడా సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు అని చెప్పారు. కానీ డిప్యూటీ సీఎంతో పాటు ఇద్దరు మంత్రులు రావడం.. ఫలితాలను అర గం ట ఆలస్యంగా విడుదల చేయడం అయోమయానికి గురి చేసింది.

## కొందరు రేవంత్ సైన్యంలా పనిచేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా హీర్యా నాయక్ అనే రైతుకు గుండెనొప్పి వచ్చినప్పుడు కూడా పోలీసులు కట్టేసిన సంకెళ్లతోనే ఆసుపత్రికి తరలించారని, ఇది మానవత్వానికి వ్యతిరేకమని మండిపడ్డారు. లగచర్ల ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీ-ఎస్టీ కమిషన్‌లు స్పందించాయని, పోలీసులు అప్రజాస్వామికంగా ప్రవర్తించారని రిపోర్ట్‌లో పేర్కొన్నట్లు కేటీఆర్ వెల్లడించారు. పోలీసులు ప్రయి వేటు- సైన్యంలా, మానవ మృగాల్లా ప్రవర్తించారన్న ఆరోపణలు నిజమయ్యాయఅని వ్యాఖ్యానిం చారు. హైదరా బాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చెట్ల నరకడం, లగచర్ల రైతులపై దాడి వంటి అంశాలపై సుప్రీంకోర్టు నియమించిన కమిటీ-, జాతీయ మానవ హక్కుల సంఘం తీవ్ర విమర్శలు చేసినట్లు- కేటీఆర్ పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి నైతిక పరాభవంగా నిలిచిందన్నారు. రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యేగా, హోంమంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉండడానికి అర్హత కోల్పోయారు. వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. కొడంగల్ ప్రాంతంలోని ఆడబిడ్డలకు జరిగిన అవమానం వల్ల రేవంత్ రెడ్డి వారికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ స్పష్టం చేశారు. లగచర్ల రైతులపై దాడి చేసిన పోలీసులను సర్వీసు నుండి తొలగించాలని డిమాండ్ చేసిన కేటీఆర్, చర్యలు తీసుకోకపోతే మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు చేసిన తప్పులకు పదవీ విరమణ తర్వాత కూడా వదిలిపెట్టమని అధికారులకు హెచ్చరికలు చేశారు. ప్రభుత్వం లగచర్లలో భూసేకరణ చర్యలను తక్షణమే నిలిపివేయా లని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ప్రజల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించింది.ఏప్రిల్ 27న నిర్వహించనున్న భారాస రజతోత్సవానికి వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి చెందిన మహిళలు విరాళం ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఆ మొత్తాన్ని అందజేశారు.

## రైతుల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు

● పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**అక్షర వేదం/నిజామాబాద్,ఏప్రిల్22:** నూతన సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందించటమే రైతు మహోత్సవం ప్రధాన లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తేల్చి చెప్పారు. నిజాం సాగర్, శ్రీరాం సాగర్ ప్రాజెక్టుల పూడికను తీయటానికి త్వరలో టెండర్లు పిలుస్తామని ఆయన వెల్లడించారు. అయితే, బీఆర్ఎస్ రైతుల వ్యతిరేక పార్టీ.. బీఆర్ఎస్ రైతులను నట్టేటా ముంచిందని ఆరోపించారు. రైతుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. మాది రైతు ప్రభుత్వం.. అందుకే నిజామాబాద్ లో రైతు మహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లాలో కొత్త షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ తెలిపారు. 10 ఏళ్ళల్లో నిజామాబాద్ జిల్లాకు బీఆర్ఎస్ పార్టీ ఏం చేసిందో కేటీఆర్, కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక, బీఆర్ఎస్ పని అయిపోయింది.. మళ్ళీ మాదే అధికారం, రాబోయే ఎన్నికల్లో 90 నుంచి 100 సీట్లు- గెలిచి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే, కేసీఆర్ ఫామ్ హౌస్ కి పరిమితం అయ్యారు.. ఇన్ డైరెక్ట్ గా బీజేపీకి మద్దతిచ్చి బీఆర్ఎస్ ఆత్మహత్య చేసుకుంది అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణ ముఖ చిత్రంలో బీఆర్ఎస్ అనేది ఉండదని మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు.



## ప్రభుత్వ ప్రాధాన్యలను గుర్తించి పనిచేయండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి చట్టం అమలుపై కలెక్టర్లు మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి మంగళవారం నాడు చీఫ్ సెక్రటరీ శ్రీమతి శాంతికుమారితో కలిసి భూభారతి ,ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ ఆర్ ఎస్ తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన చిరస్మరణీయమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని ఈ చట్టాన్ని అమలు చేయవలసిన బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. భూభారతి చట్టంపై పైపైనే కాకుండా లోతుగా అధ్యయనం చేసి ప్రజల్లోకి వెళ్లాలని కలెక్టర్‌సకు సూచించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలుచేస్తున్న నాలుగు మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాలకు గాను 16 గ్రామాల్లో ఈనెల 17వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఇప్పటివరకు ఈసదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో 1076, నారాయణపేట జిల్లా మద్దూర్ లో 233, కామారెడ్డి జిల్లా లింగంపేట 810 ,ములుగు జిల్లా వెంకటాపురంలో 3786 మొత్తం 5,905 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈనెల 30వ తేదీలోగా పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులను పూర్తిచేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ నాలుగు పైలట్ మండలాల్లో వచ్చిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మే మొదటి వారంలో హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లోని ఒక్కో మండలాన్ని పైలట్ మండలంగా తీసుకొని 28 మండలాల్లో భూభారతి చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. దీనికిముందు ఆ నాలుగు మండలాల్లోని తహశీల్దార్ నేతృత్వంలోని అధికారుల బృందం, ఈ 28 మండలాల్లోని తహశీల్దార్, డిప్యూటీ- తహశీల్దార్, మరో ఇద్దరు అధికారులకు భూభారతి చట్టంపై వర్క్‌షాపు నిర్వహించడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో 605 మండలాలకు గాను 159 మండలాల్లో భూభారతిపై అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. సిసిఎల్‌ఏ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను కూడా పైలట్ మండలాల్లోని రెవెన్యూ సదస్సులలో చేర్చాలని సూచించారు. వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పక్రియను మే మొదటివారంలోగా పూర్తిచేసి నిర్మాణాలను వేగవంతం చేయాలని మంత్రిగారు కలెక్టర్లను ఆదేశించారు. నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున లబ్దిదారులను ఎంపిక చేయాలని, 200 దరఖాస్తులకు ఒక గెజిటెడ్ అధికారిని నియమించి అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని, అనర్హులను ఎంపిక చేస్తే ఆ గెజిటెడ్ అధికారిదే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగితేనే డబ్బులు విడుదల చేయాలని సూచించారు. నిర్మాణదశలను బట్టి లబ్దిదారులకు ప్రతిసోమవారం నాడు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమచేయాలని సూచించారు. లబ్దిదారులకు తక్కువ ధరకు స్టీల్ సిమెంట్ ఇచ్చేవిధంగా త్వరలో పరిశ్రమల శాఖామంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. ఎల్ ఆర్ ఎస్ కు గడువు ఈనెల 30 వ తేదీతో ముగుస్తుందని మరో సారి గడువు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని మంత్రిగారు స్పష్టం చేశారు. మరో వారంరోజుల వ్యవధి మాత్రమే ఉందని ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీని ఉపయోగించుకోవాలన్నారు. ఎల్.ఆర్.ఎస్ అమలులో కలెక్టర్ల పనితీరు అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్, ఎమ్ ఎ యూడీ మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ ,హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ విపి గౌతమ్, సిసిఎల్ ఎ డైరెక్టర్ మకరంద్, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడిపై ప్రధాని ఆరా..

● జమ్ముకశ్మీర్‌కు హెూంమంత్రి అమిత్ షా



**అక్షర వేదం/శ్రీనగర్, ఏప్రిల్ 22:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇవాళ పర్యటకులపై జరిగిన ఉగ్ర దాడిని ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. సౌదీ పర్యటనలో ఉన్న ఆయన కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో ఫోన్‌లో మాట్లాడారు. దాడి ఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఘటనపై తగిన చర్యలు తీసుకోవాలని, తక్షణమే ఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని అమిత్‌షాను ప్రధాని ఆదేశించారు.ఈ ఉగ్రదాడిపై అమిత్ షా స్పందిస్తూ.. పర్యటకులపై దాడి తీవ్రంగా బాధించిందన్నారు. దాడికి పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని చెప్పారు. నేరస్థులపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘటన గురించి ప్రధాని మోదీకి వివరించానని, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించానని చెప్పారు. అత్యవసర భద్రతా సమీక్ష కోసం తాను శ్రీనగర్ వెళ్తున్నానిని వెల్లడించారు. ఈ మేరకు కేంద్ర హెూంమంత్రి ట్వీట్ చేశారు.కాగా ఈ ఉగ్రదాడిని జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా కూడా ఖండించారు. దీనిని హేయమైన చర్యగా పేర్కొన్నారు. దాడికి పాల్పడినవారు మానవ మృగాలని, ఘటనను ఖండించేందుకు మాటలు రావడం లేదని సోషల్ మీడియా వేదికగా ఒమర్ ఆవేదన వ్యక్తం చేశారు.



## మెరుగైన వైద్యం కోసం ఎల్ఓసి అందజేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**అక్షర వేదం/వనపర్తి:** పెబ్బేర్ టౌన్ కు చెందిన ధర్మారెడ్డి అనారోగ్యం తో నిమ్స్ హాస్పిటల్లో జాయిన్ చేశారు. ధర్మారెడ్డి కి 4,50,000/-విలువగల ఎల్ఓసి పత్రాన్నిరాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ప్రత్యేక చొరవతో చిన్నారెడ్డి ఎల్ ఓ సి పత్రాన్ని అందజేసినందుకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పెబ్బేర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్ నాయుడు , సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణి



**అక్షరవేదం/గోదావరిఖని:ఎప్రిల్22:** రామగుండం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నాయకులు నిమ్మకాయల ఏడుకొండలు సభ్యత్వ నమోదు కార్డులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా నిమ్మకాయల ఏడుకొండలు మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లు, గ్రామాలకు1200 కార్డులు పంపిణి చేశామన్నారు. ఇంకా ఎవరు ఐతే తీసుకొని వారు ఉన్నారో వారు గోదావరిఖని పార్టీ కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిగంటి దామోదర్ రెడ్డి, గుండబోయిన ఓదెలు, రొడ్డ బాణమ్మ, నరెడ్డి స్వరాజ్యం, సల్ల రవీందర్, పెగడపల్లి రాజనర్సు, బేక్కం వీరేందర్, కోండి శ్రీనివాస్, సుందిల్ల స్వామి, కోండి సారిక, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంతంపల్లి గ్రామంలో తరగతి గదుల కొరకు విద్యార్థుల వినతి



**అక్షర వేదం/గద్వాల/గట్టు:** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం అంతంపల్లి గ్రామంలో ప్రాథమిక కోన్నత పాఠశాలలో 172 మంది విద్యార్థులు గాను ఐదు తరగతి గదులు మాత్రమే ఉన్నాయి కనుక పాఠశాల విద్యార్థులు కిశోర బాలికల సంఘం ఝాన్సీ లక్ష్మీబాయి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కి తరగతికి ఒక గది గాను ఇంకా 4 తరగతి గదులను నిర్మించాలని ఝాన్సీ లక్ష్మీబాయి కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఝాన్సీ లక్ష్మీబాయి కమిటీ అధ్యక్షురాలు బి.వైష్ణవి,ఉపాధ్యక్షురాలు ఈ.వైష్ణవి, సభ్యులు మనిషా, మల్లేశ్వరి,సుప్రియ,తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ మార్పుపై గద్వాల ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి క్లారిటీ

**అక్షర వేదం/జోగులాంబ గద్వాల:** నేను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే, నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్ రెడ్డిని కలిశాను.అంతేకానీ ఎప్పుడూ నేను కాంగ్రెస్ కండువా కప్పుకోలేదు.సొంత ప్రయోజనాల కోసం రాజకీయం చేస్తే నష్టపోయేది ప్రజలే, గద్వాల నియోజకవర్గ శాసన సభ్యులు,బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి.



## ఘనంగా యామనపల్లి ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం

● ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి



**అక్షర వేదం/మహాముత్తారం, ఏప్రిల్ 22:** మహాముత్తారం మండలంలోని యామాన్ పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి పాశం సంజీవరెడ్డి హాజరయ్యారు. కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం మారుమూల గ్రామాల పాఠశాలలకు అన్ని వసతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తుందని ప్రస్తుతం యామనపల్లి ప్రభుత్వ పాఠశాలను పిఎంశ్రీ కింద సెలెక్ట్ చేసి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. యామాన్పల్లి పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. పాఠశాలకు సంబంధించిన సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పేద విద్యార్థుల కోసం తమ ప్రభుత్వం తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు. ఎంఈఓ సంజీవరెడ్డి మాట్లాడుతూ... ఈ ప్రాంతం విద్యారంగం విషయంలో వెనుకబడి ఉందని పేద విద్యార్థుల కోసం మారుమూల పాఠశాలలకు సేవలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహాముత్తారం మండలంలో తను విద్యారంగం సమస్యలను పరిష్కరించి పాఠశాలల అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి హోదాలో స్థిరపడాలని ఆకాంక్షించారు.స్థానిక పాఠశాల ఉపాధ్యాయుడు, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత తిరుపతి మాట్లాడుతూ... తను స్కూల్లో జాయిన్ అయినప్పుడు పాఠశాలంతా అస్తవ్యస్తంగా ఉండేదని ఇప్పుడు పాఠశాల రూపురేఖలు మొత్తం మార్చి వేయడం జరిగిందన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో కేవలం ఒకే ఒక్క యామనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పిఎంశ్రీ కింద సెలెక్ట్ చేసి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి మరియు జిల్లా, మండల విద్యాశాఖ అధికారుల సహాయ సహకారులతో తనవంతుగా కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తూ ముందంజలో ఉంచుతున్నామన్నారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతుల రమేష్ మాట్లాడుతూ... ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన గురుకుల ఫలితాలలో తమ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు గురుకుల సీట్లు సాధించి ప్రభుత్వ పాఠశాల సత్తా చాటారన్నారు. ఈ సంవత్సరం గ్రామ ప్రజలు, యువకులు, విద్యావంతులు ఈ పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్యను మరింత పెంచేందుకు సహకరించాలని కోరారు. తల్లిదండ్రులు విద్యార్థులను ప్రైవేటు పాఠశాలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలకే పంపించి ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహించాలని ప్రజలను కోరారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆటపాటలతో అందరినీ అలరించారు. తర్వాత ముఖ్య అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం చేశారు. ఉపాధ్యాయులు సిహెచ్ విజయ్ కుమార్, బి. భాగ్యలక్ష్మి, డి. అరుణ, పాఠశాల సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇంతియాజ్, గ్రామ ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి ఐడిఓసిలో ఘనంగా పోషణ పక్షం కార్యక్రమం



**అక్షర వేదం/భూపాలపల్లి:** పోషణ పక్షం 8 ఏప్రిల్ 2025 నుండి 22 ఏప్రిల్ 2025 వరకు అవగాహన సదస్సులు, ఆరోగ్య సదస్సులు, పోషకాహార ప్రదర్శనలు, వైద్య శిబిరాలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా ఏప్రిల్ 22 చివరి రోజున పోషణ పక్షం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై, పోషణ పరిరక్షణ ప్రాధాన్యాన్ని వివరించారు. మాట్లాడుతూ భవిష్యత్ తరాల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు పోషణ పథకాలు కీలకం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సరైన పోషకాహారం అందించేందుకు అందరూ బాధ్యత వహించాలి. ప్రతి తల్లి తన శిశువును సంపూర్ణ ఆరోగ్యం పోషక ఆహారం అవసరం అని చెప్పారు.అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ పోషణ పక్షం సందర్భంగా గ్రామస్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు, ఆరోగ్య పరీక్షలు, పోషకాహార సదస్సులు నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోషణ అభియాన్ ను విజయవంతం చేయడంలో ఆంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్ల పాత్ర అమూల్యం" అని తెలిపారు.మహిళా శిశు సంక్షేమ అధికారి మల్లేశ్వరి మాట్లాడుతూ పిల్లల్లో పోషకాహార లోపాలను నిర్ధారించేందుకు బరువు, ఎత్తు కొలతలు, హేమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించాం.గర్భిణులకు, బాలింతలకు ప్రత్యేకంగా పోషకాహార కిట్లు, అవగాహన పుస్తకాలు అందించాం" అని ప్రత్యేకంగా 1000 రోజుల ప్రణాళికలు ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది అని వివరించారు.సి డి పి ఓ రాధిక మాట్లాడుతు గ్రామస్థాయిలో ప్రతి కుటుంబాన్ని కలిసి పోషకాహారాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక టీమ్స్ పనిచేస్తున్నాయి అని తెలిపారు.తదుపరి ఎమ్ ల్ ఎ ఆధ్వర్యంలో సీమంతాలు, అక్షరాభ్యాసం, అన్న ప్రాసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది, కార్యక్రమంలో భాగంగాపోషకాహార ప్రదర్శన లు చేశారు వివిధ ధాన్యాలు, పప్పుదినుసులు, పండ్లు, కూరగాయలు, తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండే పోషకాహార వంటకాలు ప్రదర్శించారు. ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు, సంక్షేమ శాఖ సిబ్బంది, ఆంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## లెనిన్ ఆశయాలతో ముందుకు సాగుదాం: ఎఐఎఫ్టియు

**అక్షర వేదం/గోదావరిఖని: ఏప్రిల్ 22:** గోదావరిఖని రాంమందిర్ లోని ఎఐఎఫ్టియు కార్యాలయంలో మంగళవారం కమ్యూనిస్ట్ మహానీయుడు, రష్యా దేశ అధినేత లెనిన్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి రత్నకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రాయమల్లు, రాష్ట్ర కార్యదర్శి ఎం పోచమల్లు పాల్గొని లెనిన్ చిత్ర పటానికి పూలమాలవేసి విప్లవాంజలి అర్పించారు. వారు మాట్లాడుతూ.. నియంతృత్వం కూల్చి ప్రజా స్వామిక హక్కుల అమలు కోసం లెనిన్ ఆలోచన విధానంలో కొనసాగుదాం అన్నారు. భారతదేశ పాలకులు నేడు మతం కులం పేర ప్రజలను విచ్ఛిన్నం చేస్తూన్నాయన్నారు. ప్రజస్వామిక హక్కులు, ప్రజల జీవన విధానం ధ్వంసం చేస్తూ, ప్రజాసమస్యలను ప్రశ్నించిన గొంతులను, సంస్థలను అణిచివేస్తుంది. ఈనాటి దోపిడీ పిడిత పాలన కూల్చాలంటే లెనిన్ ఆశయాలను ఎత్తిపడుదామని పిలుపునిచ్చారు. మధ్య భారతంలో జరుగుతున్న ఆపరేషన్ కాగర్ ను రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జి రాములు, ఆర్ రాజ్ కుమార్, అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతుల రమేష్, జిల్లా నాయకులు ఎస్ శ్రీనివాస్, పల్లె లింగన్న, యాకుబ్, జనగామ చిన్నయ్య, కె పద్మ, జె మోహన్, పల్లె రాజేశం, నారాయణ, రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం, పిఓడబ్ల్యూ (స్త్రీవిముక్తి )కన్వీనర్ లావణ్య పాల్గొన్నారు.







## ఎండాకాలంలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి : ఎమ్మెల్యే

**అక్షర వేదం/మహబూబ్ నగర్:** ఎండాకాలంలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఎక్సైజ్ మరియు టూరిజం శాఖ మంత్రిజూపల్లి కృష్ణారావు మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో, జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి తోకలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ధాన్యం అమ్మిన వెంటనే రసీదు ఇవ్వాలని, ధాన్యాన్ని మిల్లులకు తరలించే బాధ్యత రైతులది కాదని , అది మిల్లర్లు తీసుకోవాలని ఈ విషయం లో అధికారులు దృష్టి సారించాలని ఆయన సూచించారు. శిల్పారామం లో నాడు బలవంతంగా ప్లాట్లను ఓనర్స్ ద్వారా తీసుకున్నారని , అట్టి ప్లాట్లు శిల్పారామానికి అవసరమైతే తీసుకుని నష్టపరిహారం ఇవ్వాలని, శిల్పారామానికి అవసరం లేకపోతే వెంటనే ప్లాట్లను తిరిగి ఓనర్స్ అప్పజెప్పాలని ఆయన అధికారులను ఆదేశించారు. రెవెన్యూ భూములు అని అధికారులు చెప్పగా గత 15 సంవత్సరాల క్రితం లే ఔట్ చేసినప్పుడు రెవెన్యూ అధికారులు ఎందుకు ఊరుకున్నారని ఆయన ప్రశ్నించారు. వెంటనే మంత్రి కల్పించుకుని వారం రోజుల్లోపు శిల్పారామం ప్లాట్ల విషయం లో ఫిజికల్ గాను రికార్డు రూపంలోను నివేదిక ఇవ్వాలని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీచేశారు. 48.99 కోట్ల రూపాయల తో పెద్ద చెరువు దగ్గర ఐస్ లాండ్ , సుందరీకరణ, నెక్లెస్ రోడ్ నిర్మాణం చేపట్టేందుకు గతంలో ఎస్టిమేట్స్ చేయగా 7 కోట్ల రూపాయల పనులు పూర్తి చేయడం జరిగిందని, బిల్లులురాని కారణంగా అధికారులు మంత్రి దృష్టికి తీసుకురాగా, స్థానిక ఎమ్మెల్యే తో కలిసి రీ ఎస్టిమేషన్ తయారు చేసి , 3 వారాల్లోగా నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఎంతో ఖర్చు చేసి శిల్పారామం నిర్మించారని, కానీ ఫంక్షన్ హాలు నిరుపయోగంగా ఉందని దానిని ఉపయోగించుకోవాలంటే సౌండ్ ప్రూఫ్ కావాలని, మొన్న ఉగాది వేడుకలు నిర్వహించిన సందర్భంగా సౌండ్ ప్రూఫ్ లేకపోవడం చేత ఇబ్బందులు కలిగినట్లు ఎమ్మెల్యే చెప్పారు. శిల్పారామం లో సౌండ్ ప్రూఫ్ కోసం ఎస్టిమేట్స్ ను వెంటనే తయారు చేసి నివేదిక ఇవ్వాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. మన్యం కొండ దగ్గర నిర్మించే హోటల్ ను అన్ని రకాల వసతులు కల్పించాలని కోరారు. అధికారులతో మిషన్ భగీరథ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, గృహ జ్యోతి, కొత్త రేషన్ కార్డులు, రాజీవ్ యువ వికాసం, గ్యాస్ సిలిండర్లు తదితర అంశాలపైన మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి, అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మోహన్ రావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వడదెబ్బ.. జాగ్రత్త సుమా...!

● ఏప్రిల్ ఆరంభం నుంచి భానుడు భగభగలు

● ఉష్ణోగ్రత పెరిగే కొద్దీ జాగ్రత్తలు తప్పనిసరి అంటున్న వైద్యులు





డాక్టర్ కస్తూరి సతీష్
మెడికల్ ఆఫీసర్

**అక్షర వేదం/రాయికల్ ఏప్రిల్ 22:** మే నెల కు ముందే ఎండలు అదరగొడుతున్నాయి రోజురోజుకి ఉష్ణోగ్రత పెరుగుతుంది. రోజుల వ్యవధిలోనే వడగాలు వీస్తున్నాయి .ఇప్పటికే ఎండ దాటికి ప్రజలు వడదెబ్బ బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎండాకాలంలో ఆరోగ్యాన్ని సురక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.'ఏరా చిన్న ఎక్కడికి ఎండలో పోతున్నావ్... చూడు ఎలా మండుతున్నాయో.. బయటకు వెళ్ళకు వడదెబ్బ బారిన పడతావు.. తాత ఇంత అగ్గిలో అడగాలి బజారుకెందుకు అసలే పడగలను చూడు ఎలా ఉన్నాయో.... వడదెబ్బ తగులుతుంది చల్లగా ఆ చెట్టు కిందనే కూర్చో ఇలాంటి మాటలు ఎండాకాలంలో ప్రతి ఇంటిలోనూ వినిపిస్తుంటాయి వడదెబ్బ నుంచి ప్రజలు ఎలా రక్షణ పొందాలి? ఏ జాగ్రత్తలు తీసుకోవాలి? అన్న విషయాలను వడ్డె లింగాపూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కస్తూరి సతీష్ తెలిపారు

**35 డిగ్రీలు దాటితే తగిన జాగ్రత్తలు పాటించాలి,,,**

ఉష్ణోగ్రతలు పెరిగే కొద్దీ శరీరంలో నీటి శాతం తగ్గిపోతుంది 36 డిగ్రీల కన్నా ఎక్కువ ఉష్ణోగ్రత ఉంటే వడదెబ్బ బారిన పడకుండా కచ్చితంగా తగిన జాగ్రత్తలు పాటించాలి సాధారణ నీరు కాకుండా ఉప్పు పంచదార కలిగిన నీరు తాగడం కొబ్బరి బోండాలు మజ్జిగ నిమ్మరసం తాగడం వంటివి చేస్తూ శరీరంలోని ఎక్కువ ప్రోటీన్లు చేరుతాయి కాటన్ దుస్తులు ధరించాలి బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు రంగురంగుల గొడుగులు (నలుపు మినహా)వాడాలి

## ఇంటర్ మొదటి సంవత్సరంలో ఉత్తమ మార్కులు సాధించిన ఎం.పావని

● 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించిన మేస్త్రి కుమార్తె



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల:** జోగులాంబ గద్వాల జిల్లా మంగళవారం రోజు వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎం.పీ.సీ.గ్రూప్ ఇంగ్లీష్ మీడియం మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను 467 ఉత్తమ మార్కులు సాధించింది.ఎం.పావని. గద్వాల జిల్లా కేంద్రంలోని జమ్మిచేడు నాలుగవ వార్డులో నివాసముంటున్న ఎం.తిమ్మప్ప ఎం.సుజాతల కుమార్తె ఎం.పావని పదవ తరగతి 9.8 గ్రేడ్ తో పదో తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ మార్పులు సాధించింది. మంగళవారం రోజు వెలువడిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం హైదరాబాద్ శ్రీ చైతన్య కాలేజ్ లో చదువుతున్న మేస్త్రి ఎం తిమ్మప్ప ఎం.సుజాత ల కుమార్తె 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించడంతో తల్లిదండ్రులు బంధుమిత్రులు, స్నేహితులు తమ సంతోషాన్ని హర్షం వ్యక్తం చేశారు.

# ఇసుక రీచ్‌లో అక్రమ వసూళ్ల దందాను అరికట్టాలి

**● తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్**



**అక్షర వేదం/మహదేవ్ పూర్:** మహదేవ్ పూర్ మండలంలోని కాళేశ్వరంలో పత్రిక విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూఒక్కో లారీకి సీరియల్ కు 1000 లోడింగ్ కు 500 జెసిబికి 300 ఇలా 1800 నుండి 2000 వరకు వసూలురోజుకు 700 నుండి 900 లారీలకు అదనంగా డబ్బులు వసూలు చేస్తున్న ఇసుక మాఫీయ తగ్గేదేలే అంటున్న ఎలికేశ్వరం 2 అంబట్ పల్లి 1,2, మహాదేవపూర్ (పూసుకు పల్లి)1, పలుగుల 8,9,విలాసాగర్3, రీచ్ లు నిర్వహిస్తున్న గుత్తేదారులుముఖ్యమంత్రి ఆదేశాలతో గత నెలలో వారం రోజులు పోలీస్, రెవెన్యూ,మైనింగ్ శాఖల అధికారుల హడావుడి ఉన్నమళ్లీ దండుకోవడం మామూలుగా కొనసాగుతున్న వసూళ్ల పర్వంజయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో నిర్వహిస్తున్న ఇసుక రీచులలో అక్రమాలు జరుగుతున్నాయని, ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోందని,కోట్ల రూపాయలు విలువ చేసే ఇసుక పక్కదారి పడుతుందని నిఘువర్గాలు ద్వారా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.దీంతో అక్రమ ఇసుక రవాణా పై దృష్టి సారించిన సీఎం రేవంత్ రెడ్డి పోలీస్, రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారులను ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి ఇసుక రీచ్ లలో నిఘాను పటిష్టం చేశారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి ఇసుక రీచ్ నిర్వాహకులు ఏ విధంగా గండి కొడుతున్నారో అధికారులు ఆరా తీశారు. అదనపు బకెట్, లోడింగ్ చార్జీల పేరుతో ఒక్కో లారీ కి ఐదు నుండి ఏడు వేల రూపాయలు వసూలు చేసినట్టు అధికారులు సీఎం రేవంత్ రెడ్డికి నివేదికను పంపించారు. దీంతో ప్రభుత్వ ఆదానికి భారీగా గండిపడుతుందని భావించిన సీఎం రేవంత్ రెడ్డి అదనపు బకెట్ దందా, లోడింగ్ చార్జి వసూళ్లను అరికట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో పోలీస్ రెవెన్యూ మైనింగ్ శాఖ అధికారులు మూకుమ్మడిగా తనిఖీలు నిర్వహించడంతో వసూళ్ల పర్వం కొన్ని రోజులు సద్దుమణిగింది. దీంతో అధికారులు కూడా అటు వైపు వెళ్లడం ఆగిపోయింది. ఇదే అదునుగా భావించిన ఇసుక క్వారీ నిర్వాహకులు కొత్త దందాకు తెరలేపారు. సీరియల్ పేరుతో 700 రూపాయలు, లోడింగ్ చార్జి పేరుతో 500 రూపాయలను లారీ డ్రైవర్ల వద్ద నుండి బలవంతంగా వసూలు చేస్తున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే వారి లారీలను లోడింగ్ చేయకుండా ప్రక్కన పెట్టిస్తున్నారు. ఇసుక రీచ్ లలో నిఘా నేత్రాలను సైతం ఏర్పాటుచేసినప్పటికీ వసూళ్ల పర్వం మాత్రం ఆగడం లేదంటే ఇసుక మాఫియా ఎంతకు తెగించిందో అర్థం అవుతుంది. సంబంధిత శాఖ అధికారులు కన్నెత్తి కూడా ఇసుక రీచ్ ల వైపు చూడడం లేదు మామూళ్లకు అలవాటు పడ్డ అధికారులు.ప్రభుత్వానికి ఆదాయం ఏమోగానీ.సామాన్యుడికి మాత్రం ఇసుక భారం తప్పడం లేదనే పీక కిరణ్ అన్నారు.

# గట్టులో బాల్య వివాహాల నిషేధం,బాలకార్మిక, వ్యవస్థ నిర్మూలన,అవగాహన కార్యక్రమం



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల: ఏప్రిల్ 22:** గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలో రైతు వేదికలో మహిళా శిశు సంక్షేమ శాఖ, మరియు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల,ఆధ్వర్యంలో బాల్య వివాహాలను నివారించడం, బాల కార్మికులను నిర్మూలించడం మరియు రక్త హీనత,పౌష్టికాహారం పై మరియు వివిధ హింసల నుండి పిల్లలను రక్షించడం పై ఆట పాటలతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సిడిపిఒ హేమలత మాట్లాడుతూ. బాలలందరు శ్వేతాయుత వాతావరణంలో పెరగాలని,చిన్న వయసులో పెళ్ళిలు,చేయడం చట్ట రీత్యా నేరమని,బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే సమస్యలు, నష్టాలు గురించి అవగాహన కల్పించారు.మరియు బాల కార్మిక వ్యవస్థ వలన పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని అందుకే పిల్లలను బడికి క్రమం తప్పకుండా హాజరు అయ్యేలా చేయాలని తల్లితండ్రులకు సూచించారు. 1000 రోజుల పోషణ మాసములో భాగంగా మంచి పౌష్టికాహారం గల ఆహారం తీసుకోవాలని బయట ఫుడ్ కి దూరంగా ఉండాలని చెప్పారు.మరియు కళాకారులు ఆటపాటలతో అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐసీపీఎస్ కౌన్సిలర్ సురేష్,సాంస్కృతిక సారధి, కళాకారుల అధ్యక్షులు రాహులు, కళాకారులు కృష్ణ,ప్రసాద్, హజరత్,కేశవులు,స్వామి, భూపతి,అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు,కిషోర బాలికలు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తీర్ణత శాతంలో ముందంజలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్



**అక్షర వేదం/గద్వాల/మల్దకల్:** జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్ విద్యార్థులు నేడు విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి ర్యాంకులు సాధించడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి.కృష్ణ మరియు అధ్యాపక బృందం వారికి అభినందనలు తెలియ జేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరంలో 93,మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 76,మంది పాసై 82 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మరియు అదే విధంగా మొదటి సంవత్సరంలో 21 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా ద్వితీయ సంవత్సరంలో కళాశాల టాపర్ గా విశాలాక్షి బైపీసీ విభాగంలో 912 మార్కులు సాధించిన సందర్భంగా ఆ అమ్మాయికు ప్రత్యేక శుభాభివందనాలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఎంపీసీ విభాగంలో కళాశాల టాపర్గా 761,మార్కులు సాధించి వైశాలి మొదటి స్థానంలో నిలిచినట్లు,సిఇసి విభాగంలో సరిత 806 మార్కులు సాధించి మొదటి స్థానంలో ఉన్నట్టు వారు తెలిపారు. ఇక మొదటి సంవత్సరం ఫలితాల విషయానికొస్తే కళాశాల టాపర్ గా పుష్పావతి 357 మార్కులతో బైపీసీ విభాగంలో మొదటి స్థానంలో ఉన్నట్లు,అదేవిధంగా ఎంపీసీ విభాగంలో శివప్రసాద్ గౌడ్ 333 మార్కులతో మొదటి స్థానంలో,సీఈసీ,విభాగంలో నవీన్ 260 మార్కులతో మొదటి స్థానాన్ని సాధించినట్లు తెలిపారు. వీరందరికీ అభినందనలు తెలియజేస్తూ మొదటి సంవత్సరంలో కొద్దిగా ఉత్తీర్ణశాల శాతం తగ్గినప్పటికీ వారిని కళాశాలకు ఇప్పటినుండి రెగ్యులర్గా రప్పించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి వారి ఉత్తీర్ణత శాతాన్ని మెరుగుపరచడానికి కూడా ప్రత్యేకంగా కృషి చేయనున్నట్లు వారు తెలపడం జరిగింది. అభినందించిన వారిలో అధ్యాపక బృందం రామాంజనేయులు గౌడ్, నరసింహులు,గ్రామస్తులు ఉన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల విచారణ మే 25 వరకు పూర్తి చేయాలి



**అక్షర వేదం/భూపాల్ పల్లి :** మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు విచారణ ప్రక్రియ, మండలస్థాయిలో విచారణ టీముల ఏర్పాటుపై ఎల్డిఎం, డిఆర్డీఏ, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు, ఎంపిడివోలు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకానికి ఎస్సిలు 6711 మంది, ఎస్టీలు 2333 మంది, బిసిలు 11225 మంది, ఈబిసిలు 401 మంది, మైనార్టీలు 749 మంది, క్రిస్టియన్లు 9 మంది దరఖాస్తులు చేసినట్లు తెలిపారు. మండల స్థాయిలో విచారణ చేయుటకు ఎంపిడిఓ, మండల ప్రత్యేక అధికారి, బ్యాంక్ మేనేజర్లు, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఈబిసి అధికారులు, డిఆర్డీఏ సిబ్బందితో కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం యూనిట్లు ఏర్పాటు చేయు లబ్ధిదారులకు బ్యాంకర్లు రుణాలు అందించాలని సూచించారు. లబ్ధిదారుల విచారణ ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరగాలని, ఎలాంటి పొరపాట్లు కు తావులేకుండా జరగాలని సూచించారు. మండల స్థాయి విచారణ తదుపరి జిల్లా కమిటీ పరిశీలన చేస్తుందని, తుది జాభితా ఆయా కార్పోరేషన్స్ కు పంపనున్నట్లు తెలిపారు. యూనిట్లు ఏర్పాటును బట్టి ఎంపిక చేసిన లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆఫ్ లైన్, ఆన్లైన్ ద్వారా వచ్చిన అన్ని దరఖాస్తులు జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ నరేష్, ఎల్డిఎం తిరుపతి, బిసి, ఎస్సి, ఎస్టీ శాఖల సంక్షేమ అధికారులు శైలజ, వెంకటేశ్వర్లు, పోశం, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, అన్ని మండలాల ఎంపిడిఓలు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# టోల్ ప్లాజా అక్రమ వసూళ్లను అరికట్టాలి

**● బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్**



**అక్షర వేదం/కాటారం :** మండలం లోని మేడిపల్లి జాతీయ రహదారి 353 సి పై గల టోల్ ప్లాజా నిర్వాహకులు వాహనాదారుల నుండి అక్రమ వసూళ్లు చేస్తున్నారని అలాంటి అక్రమ వసూళ్లను వెంటనే అరికట్టాలని కాటారం బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ మేడిపల్లి టోల్ ప్లాజా నుండీ వెళ్తున్న వాహనాలకు కట్ అయినా అమౌంట్ తర్వాత ఆ వెనువెంటనే అదే ఛార్జీలని కట్ చేస్తూ వాహనదారులను టోల్ ప్లాజా నిర్వాహకులు బురిడీ కొడుతున్నారని ఆరోపించాడు. అంతేకాకుండా అదే రహదారికి సంబంధించి రోడ్డు మెయింటెనెన్స్ కింద రోడ్లు బాగు చేయాల్సింది ఉండగా అలాంటివేం పట్టించుకోకపోవడంతో రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయని పేర్కొన్నారు. అలాగే టోల్ ప్లాజా వద్ద కనీస సౌకర్యాలైన మంచినీటి సదుపాయం, టాయిలెట్స్ లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు. మా కాటారం సబ్ డివిజన్ మండలాల ప్రాంత ప్రజల సొమ్మును వసూళ్లు చేస్తున్న టోల్ ప్లాజా నిర్వాహకులు అంతే తీరుగా బాధ్యతాయుతంగా ఉండాల్సింది ఉండగా వీళ్ళతో ఏమవుతుందనే అహంతో అసలే పట్టించు కోవట్లేదని కిరణ్ ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత నేషనల్ హైవే అథారిటీ అధికారులు, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి అధిక వసూళ్ల పర్వాన్ని అరికట్టాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకుడు రామిళ్ల రాజబాపు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో మెరిసిన ఆణిముత్యం

**● విద్యార్థిని బుజ్జి 965/1000 అత్యధిక మార్కులు**

**● హర్షం వ్యక్తం చేసిన గట్టు కస్తూరిభా గాంధీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ వారి లెక్చరర్‌ల బృందం,ర్యాలంపాడు గ్రామస్థులు**

**● ఎంబిబిఎస్ సీటు సాధించడమే నా లక్ష్యం బుజ్జి విద్యార్థిని**



**అక్షర వేదం/గద్వాల/ధరూర్:** జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం ర్యాలంపాడు గ్రామం కు చెందిన కిష్టన్న లక్ష్మి దంపతుల ముద్దుల తనయురాలు విద్యార్థిని బుజ్జి గట్టు మండల కేంద్రంలో కస్తూరిభా గాంధీ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతోంది. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెలువడించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో విద్యార్థిని బుజ్జి ఇంటర్మీడియట్ బైపీసీ గ్రూప్ నందు,965/1000 అత్యధిక మార్కులు సాధించి ఏ గ్రేడ్ లో పాస్ అయినట్లు వారి మేనమామ అమరవాయి గోకరన్న తెలిపారు.విద్యార్థిని బుజ్జి ఈ విధంగా అత్యధిక మార్కులు సాధించడంతో తల్లిదండ్రులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థిని బుజ్జి మీడియాతో మాట్లాడుతూ, భవిష్యత్తులో తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేస్తూ ప్రభుత్వ కోటాలో ఎంబీబీఎస్ షీట్ సాధించడమే నా లక్ష్యమని విద్యార్థులు బుజ్జి తెలిపారు.

# పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాదీ మూరక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు,కెటిదొడ్డి మండల పరిధిలోని వివిధ గ్రామానికి చెందిన ఆడ పడుచులకు కళ్యాణి లక్ష్మి,షాదీమూరక్ చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతులమీదుగా లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరిగినది.ఎమ్మెల్యే మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడపడుచుల కోసం సీఎం కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా పెళ్లికి కానుకగా 1,లక్ష 116 రూపాయలను అందించడం జరుగుతుంది.కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పేద ఇంటి ఆడ పడుచులకు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.మహిళలు ఈ కళ్యాణలక్ష్మి,డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నరహరి గౌడ్,నాయకులు శ్రీరాములు,రామాంజనేయులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాసు హనుమంతు నాయుడును హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల్:** గట్టు మండలం లోని వారి హౌస్ అరెస్టు నేపథ్యంలో వారి నివాసానికి భారీగా చేరుకుం టున్న అభిమానులు మరియు పార్టీ నాయకులు.గట్టు మండలం బల్గెర గ్రామంలో శ్రీశ్రీశ్రీ దిగంబర స్వామీ జాతర సందర్భంగా నుంచి నిర్వహిస్తున్న అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలు ప్రారంభం కానున్న నేపథ్యంలో గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడుని వారి స్వగృహం నందు పోలీసులు పెద్ద ఎత్తున వచ్చి,వారిని హౌస్ అరెస్టు చేశారు.బాసు హనుమంతు నాయుడు హౌస్ అరెస్టు నేపథ్యంలో వారి స్వగృహానికి పార్టీ నాయకులు,అభిమానులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.ఊరి బ్రహ్మోత్సవాలు రైతు సంబరాలు నిర్వహిస్తే ఎందుకు హౌస్ అరెస్టు చేస్తున్నారని పోలీసులను ప్రశ్నించారు.ఈ మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వంలో పోలీస్ లతో మీ అక్రమ హౌస్ అరెస్టులతో ప్రజాపాలన కొనసాగించలేరని మండిపడ్డారు... రైతులను ఆదుకునేందుకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకాదు కానీ,రైతుల సంతోషం కొరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బండ లాగడు పోటీలు పోలీసులను పంపి ఆపడం ఏమిటని ప్రశ్నించారు

# సన్న బియ్యం... ప్రతీ పేదింటి వెలుగులు నింపే పథకం: బోనగిరి ఎంపీ చామల



**అక్షర వేదం/యాదాద్రి భువనగిరి, రామన్నపేట, ఏప్రిల్ 22:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉగాది పండుగ సందర్భంగా మార్చి 30న ప్రారంభించబడింది. ఈ పథకాన్ని ఏప్రిల్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నారు. పేదలకు పోషకాహారంతో కూడిన అన్నం అందించాలనే సంకల్పంతో, ప్రతీ గృహానికి నాణ్యమైన సన్న బియ్యం అందించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవు తున్నాయి. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతురావు తో,కలిసి నకిరేకల్‌లోని రామన్నపేట మండల కేంద్రంలో సన్న బియ్యం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి, వారి ఇంట్లో సహపంక్తి భోజనం చేసిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి.ప్రజలతో కలిసి ఉండడం, వారి బాధలను ప్రత్యక్షంగా చూసి పరిష్కార మార్గాలు చూపించడం ఇదే నిజమైన ప్రజాపాలన అని తెలిపారు.

# రక్తదానం చేసి యువత ఆదర్శంగా నిలువాలి: యువమిత్ర అధ్యక్షులు ఈదునూరి శంకర్

**అక్షర వేదం/గోదావరిఖని: ఏప్రిల్22:** యువత రక్తదానంతో మరొకరికి ప్రాణదాతలు గా నిలుస్తున్న గొప్ప అనుభూతిని పొందాలని యువత సమాజ హితం కోసం రక్తదానం ఒక ఆరోగ్యకరమైన అలవాటుగా మార్చుకోవడం ఒక బాధ్యతగా తీసుకోవాలి రక్తదానంతో సేవా తత్వం అలవర్చుకుని పరోపకారిగా ఉండాలని రామగుండం యువ మిత్ర సేవా సమితి అధ్యక్షులు సామాజికవేత్త, ఈదునూరి శంకర్ అన్నారు. గోదావరిఖని ప్రభుత్వ బ్లడ్ బ్యాంకులో మంగళవారం యువ మిత్ర ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన కార్యక్రమంలో గోదావరిఖని కి చెందిన కాసర్ల రఘువరన్ తన జన్మదినం సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా శంకర్ వారిని అభినందించారు.ల్యాబ్ టెక్నీషియన్ సంపత్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది ఎండి అన్వర్, స్వప్న యువమిత్ర నాయకులు జనగామ శరన్ బాబులు పాల్గొన్నారు.



# జోగులాంబ హాల్ట్ రైల్వే స్టేషన్ దగ్గర సుద్ధమట్టి వేయడం దారుణం



**అక్షర వేదం/గద్వాల/ఉండవెల్లి:** జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం జోగులాంబ హాల్ట్ రైల్వే స్టేషన్ పనుల దగ్గర ఎర్రమోరం బదులు సుద్ద మట్టి వేయడం దారుణం,బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు,ఎస్. రామచంద్రారెడ్డి ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఐదవ శక్తిపీఠానికి తల మాణిక్యమైన జోగులాంబ రైల్వే హాల్ట్ స్టేషన్ ఇక్కడి ప్రత్యేకత, గత రెండు సంవత్సరాల క్రితం సెంట్రల్ రైల్వే అధికారులు కేంద్రం ప్రభుత్వం సహకారంతో జోగులాంబ రైల్వే హాల్టు అభివృద్ధికి నోచుకోవడంతో గత నాలుగు నెలల నుండి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పనులను భారతీయ జనతా పార్టీ నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా జోగుళాంబ గద్వాల్ బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ. కాంట్రాక్టర్,అధికారుల నిర్లక్ష్యం, ప్రత్యేక అధికారుల చొరవ లేకపోవడంతో సందులో సడే మియాగా జోగులాంబ హాల్ట్ రైల్వే స్టేషన్ సమీపంలో ట్రాక్ ల పక్కన అటు,ఇటు నాసిరకపు సుద్ధ మట్టిని తరలించి నాసిరకపు పనులకు పాల్పడడమే కాకుండా,వర్షాకాలం వస్తే వర్షపు నీటికి సుద్ద మట్టి కిచిడి కిచిడి గా మారి జారే ప్రమాదము ఉంది.అలాగే రైల్వే ట్రాక్ పనులకు కూడా తీవ్ర సమస్య వాటిల్లే ప్రమాదం ఉందని ప్రయాణికులు వాపోయారు.అలంపూర్ ఐదవ శక్తి పీఠమైన ఆలయ మార్గంలో వెళ్తున్న రెండు మండలాల అధికారులకు సుద్ధ మట్టి తరలింపును చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు.నాణ్యమైన ఎర్రమట్టిని తరలించి పటిష్టమైన రైల్వే ట్రాక్ పనులకు ముందస్తు ప్రమాదం జరగకుండా, చూసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.నాణ్యమైన ఎర్రమట్టి కాకుండా నాసిరకపు సుద్ధ మట్టిని తరలించడానికి అనుమతినిచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని,పేలవమైన సుద్ధ మట్టిని తరలించిన కాంట్రాక్టర్ చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ 2023 ఎమ్మెల్యే అభ్యర్థి రాజ్ గోపాల్,మండలం బీజేపీ అధ్యక్షులు పిడుగు వెంకటేష్, బీజేవైఎం రాష్ట్ర ఉప అధ్యక్షులు రాజశేఖర్ శర్మ,నాగేశ్వరరెడ్డి, సుధాకర్ యాదవ్,లక్ష్మణ్ గౌడ్, రవి, సుంకన్న,ఉపేందర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# కేంద్ర మంత్రి హామీతో అమరణ నిరాహార దీక్షను విరమించిన సిద్దేశ్వర పటేల్

- నిమ్మరసం ఇచ్చిన ఎంపీ సంజయ్ సింగ్, ఆళ్ల రామకృష్ణ, తీన్మార్ మల్లన్న




**హైదరాబాద్, ఏప్రిల్ 22 (అక్షర వేదం) :** తెలంగాణ ప్రభుత్వం బీసీలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్లకు పార్లమెంట్లో బిల్లు పెట్టి 9వ షెడ్యూల్డ్లో చేర్చాలని, దేశ జనగణనలో కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ గత 22 రోజులుగా ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న ఆజాది జేఏసీ ఛైర్మన్ బత్తుల సిద్ధేశ్వర్ పటేల్ మంగళవారం విరామ విరమణ చేశారు. ఓబీసీ జాతీయ మేధావుల ఫోరం జాతీయ అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఆయనకు ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్, సూరజ్ మండల్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఏఐసీసీ ఓబీసీ ఛైర్మన్ అనిల్ జైహింద్, సుప్రీంకోర్టు న్యాయవాది డా.కెఎస్.చౌహన్ తదితరులు సిద్ధేశ్వర పటేల్ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి బిల్వర్మతో జక్కని సంజయ్ బృందం చర్చలు చేసిన సందర్భంగా మంత్రి దీక్షను విరమించమని కోరారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి జనగణనలో కులగణన చేపట్టాలని, బీసీ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి 9వ షెడ్యూల్డ్లో చేర్చాలని కోరారు. కార్యక్రమంలోఅంబేద్కర్ ఆజాది సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంగర నరహరి, రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే, హిందూ బీసీ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.రామ్ నర్సయ్య, హిందూ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, విశ్వపతి, శివ, చతుర్భుజి, కమల్ ప్రసాద్, పాల్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా వెలుస్తున్న ఆటిజం సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

- దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్
- తెలంగాణ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇటికాల గణేష్



**హైదరాబాద్, ఏప్రిల్ 22 (అక్షర వేదం) :** అనుమతులు లేకుండా వెలుస్తున్న ఆటిజం సెంటర్లపై చర్యలు తీసుకోవాలని దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్(డిబిఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కో–ఆర్డినేటర్ ఇటికాల గణేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొంపల్లిలోని జైన్ ఫ్రెండ్స్ స్క్వేర్ లో చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ని నిర్వహిస్తున్న అశోకా సంస్థ బాధ్యులపై పేట్ బషీరాబాద్ పీఎస్ లో కేసు నమోదైనట్లు తెలిపారు. ఆ సెంటర్లో శిక్షణ తీసుకుంటున్న వినికిడి లోపంతో బాదపడుతున్న తన పదకొండేళ్ల పాపపై నిర్వాహకులు, శిక్షకులు చేయి చేసుకున్నారని, ఇదేమని ప్రశ్నించిన తమపై యాజమాన్యం దురుసుగా ప్రవర్థించిందని పేర్కొంటు పాప తండ్రి గత శనివారం పిర్యాదు చేసారన్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అనుమతులు లేకుండా చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్లు, ఆటిజం సెంటర్ల పేరుతో పుట్టగొడుగుల్లా సంస్థలు వెలిసి, అరకొర జ్ఞానంతో ట్రీట్మెంట్ అందిస్తున్నారన్నారు. తద్వారా పిల్లలకు నష్టం జరగడమే కాకుండా, కష్టపడి సంపాదించిన దనం కోల్పోతున్నామని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేసారు. ఇలాంటి ఆటిజం సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారని అన్నారు. ఇటీవల కాలంలో హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాల్లో అనుమతిలేకుండా అనేక థెరపీ సెంటర్లు అరకొర జ్ఞానంతో చేస్తున్న థెరపిస్ వలన అనేకమంది తల్లితండ్రులు మోసపోతున్నారన్నారు. అటువంటి కోవలో యూనివర్సల్ గ్లోబల్, లైవ్ వండర్ఫుల్లి వెల్, ఒరిజినల్ అండ్ గ్రేటర్ స్టార్ట్ వంటి మోసపూరిత పేర్లుతో పిల్లలు జీవితాలని వారి భవిస్యత్ని ప్రమాదంలో పెడుతున్నారన్నారు. కొంతమంది తల్లితండ్రులు సమాజ సేవకులు అనేకమార్లు ప్రస్తావించడం కూడా జరిగింద అ,యినప్పటకి ఈ సెంటర్ల ఆగడాలు మాత్రం ఆగలేదన్నారు. ఇటీవల జరిగిన సంఘటన కూడా ఆలస్యంగా వెలుగులోకిరావడం ఆశ్చర్యకరం అన్నారు. ఇలాంటి బాధిత తల్లితండ్రులు అనేకమంది అవేధేన ఇంకా వెలుగులోకి రావలసి ఉందన్నారు.

# ప్రజల కోసం తెచ్చిన చట్టమే భూ భారతి చట్టం

- ఇటిక్యాల మండలం కేంద్రంలో రైతు అవగాహన సదస్సు
- అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప
- అల్లంపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్
- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



**అక్షర వేదం/అలంపూర్/ఇటిక్యాల:** ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టం.జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ ఇటిక్యాల మండల కేంద్రంలో పైలట్ ప్రాజెక్టు క్రింద రైతులకు భూ భారతి చట్టం పై నిర్వహించే రెవెన్యూ అవగాహన సదస్సు కార్యక్రమం.ఈ సందర్భంగా మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం.ధరణి దరిద్రం ద్వారా ప్రజలకు విముక్తి కల్పించడానికే తెలంగాణ రాష్ట్ర,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలియజేశారు.భూ భారతి చట్టంపై గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలి.రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చిన మీ సేవ ద్వారా అప్లికేషన్ చేసుకుంటే వారి సమస్యలకు పరిష్కారం అవుతుందని తెలియజేశారు.గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణిలో చాలా పొరపాట్లు జరిగాయి. ధరణిని అడ్డంపెట్టుకొని గత పాలకులు వేల ఎకరాల భూమిని కబ్జా చేశారు.ధరణి ద్వారా అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారిని గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి.తెలంగాణను భూ సమస్యలు లేని రాష్ట్రంగా మార్చాలన్న లక్ష్యంతోనే భూ భారతి 2025 చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చినట్లు తెలిపారు.భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిన,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ప్రభుత్వానికి అలంపూర్ నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ సంపూర్ణ మైన సమస్యల పరిష్కారానికి సవరణలు సూచనలు అమలు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో,అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మొట్ట మొదటి సోషలిస్టు నిర్మాత లెనిన్ ఆశయాలు కొనసాగించాలి

- ప్రజా పార్టీ అధ్యక్షులు, బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



**హైదరాబాద్, ఏప్రిల్ 22 (అక్షర వేదం) :** ప్రపంచంలో మొట్ట మొదటి సోషలిస్టు నిర్మాత, శ్రమ దోపిడీ లేని సోవియట్ ల సమాజాన్ని సృష్టించిన రష్యా విప్లవోద్యమానికి నాయకత్వం వహించిన వీరుడు కామ్రేడ్ లెనిన్ ఆశయాలు కొనసాగించాలని ప్రజా పార్టీ అధ్యక్షులు, బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం లెనిన్ 155వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ మాట్లాడుతూ 1870, ఏప్రిల్ 22 వ తేదీన జన్మించిన కా.లెనిన్ జన్మదినం ప్రపంచ పీడిత ప్రజల పర్వదినం అన్నారు. ప్రపంచ పెట్టుబడి దారి విధాన గొలుసు అత్యంత బలహీనంగా వున్న చోటయిన రష్యాలో మార్క్సిజాన్ని స్థల–కాల పరిస్థితులకు సృజనాత్మకంగా అన్వయించి అమలు పరిచి మొదట బాకు నూనె కార్మికుల సమ్మెను 1905–1907 రాజ్యాధికార పోరాటం వైపు నడిపి, అది విఫలమైనా, వెనుకడుగు వేయకుండా, ఎక్కడైతే విప్లవం వెనుకడుగు వేసిందో, ఆ అనుభవాలను గుణపాఠాలుగా తీసుకుని 'రెండడుగులు వెనక్కి–ఒక అడుగు ముందుకు' వేసి మళ్లి పోరాటాన్ని మొదలు పెట్టిన మహా వీరుడు అన్నారు. రష్యాలో విప్లవం విజయవంతం చేయడానికి ఏమి చేయాలని అద్భుత రచన చేసి మొదటి ప్రపంచ యుద్దాన్ని అంతర్యుద్ధంగా మార్చి, 1917 ఫిబ్రవరి బూర్జువా విప్లవాన్ని, కార్మిక వర్గ విప్లవంగా మార్చేందుకు ఏప్రిల్ థీసీస్ ప్రవేశపెట్టి, మైనారిటీని మెజారిటీగా మార్చి, 1917 అక్టోబర్ విప్లవానికి నాయకత్వం వహించిన కా. లేనిన్ నూతన సోషలిస్టు రష్యా నిర్మాణానికి కృషి చేసి అనారోగ్యంతో 4.01.1924 న కన్ను మూశారన్నారు. కా.లెనిన్ ప్రపంచానికి చేసిన సేవ సూర్య చంద్రులు ఉన్నంత వరకు ప్రపంచ పీడిత ప్రజల గుండెల్లో నిలుస్తుందని కొనియాడారు.

# అక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్లో ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం

- ముఖ్య అతిధిగా పాల్గొన్న డెక్కన్ హెరిటేజ్ అకడమిక్ ట్రస్ట్ చైర్మన్ ఎం.వేదకుమార్

**హైదరాబాద్, ఏప్రిల్ 22 (అక్షర వేదం) :** పర్యావరణ నిర్వహణ పట్ల నిబద్ధతను ప్రదర్శించేలా ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని మంగళవారం హిమాయత్ నగర్లోని ఆక్స్ఫర్డ్ గ్రామర్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆక్స్ఫర్డ్ గ్రామర్ స్కూల్ చీఫ్ పాట్రన్, డెక్కన్ హెరిటేజ్ అకడమిక్ ట్రస్ట్(డీహెచ్ ఏటీ) ఛైర్మన్ ఎం.వేదకుమార్ హాజరై పాఠశాల ప్రాంగణంలో మొక్కను నాటారు. 'ప్లాస్టిక్ ఫ్రీ జోన్' హెూదాను నొక్కి చెప్పారు. పర్యావరణ సమస్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి 1970న యునైటెడ్ స్టేట్స్లో మొదటిసారి సెనేటర్ గేలార్డ్ నెల్సన్ జరుపుకున్నారని తెలిపారు. ప్రస్తుతం 190కి పైగా దేశాలలో ఈ వేడుకలు జరుపుకుంటున్నారని చెప్పారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద పౌర ఉత్సవాల్లో ఒకటిగా నిలిచిందన్నారు. జీవవైవిధ్యాన్ని ప్రోత్సహించడం, వాతావరణ మార్పు, వ్యర్థాల తగ్గింపు, మొక్కల సంరక్షణపై దృష్టి సారించడం అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్, డీన్ రామాంజుల, సీబీఎస్ఈ ప్రిన్సిపాల్ రేఖా రావు, ప్రీ–ప్రైమరీ ప్రిన్సిపాల్ ఫాతిమా ఖాజిమ్ తదితరులు పాల్గొన్నారు.




# రథోత్సవ సభ విజయవంతం చేయాలి

- 27న వరంగల్లో జరిగే రథోత్సవ సభకు అధిక సంఖ్యలో పాల్గొనాలి



**అక్షర వేదం/రాయికల్ ఏప్రిల్ 22:** రాయికల్ బి.ఆర్.యస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్వంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 27 న వరంగల్ లో కె.సి.ఆర్ తలపెట్టిన రజతోత్సవ సభకు పట్టణం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు తురగా శ్రీధర్ రెడ్డి, మారంపెల్లి సాయికుమార్, వళ్ళకొండ మహేష్ గౌడ్, శ్రీరాముల సువర్ణ సత్యనార్యాయణ మాజీ కోఆప్షన్ సభ్యులు సోహైల్, పెండేల వనిత గణేష్, వార్డు ఇంచార్జ్ లు ఏనుగుందుల లింగం గౌడ్,ఇంతియాజ్, బాబా,ప్రసాద్, రాంచంద్రం, వినోద్ బి.ఆర్.యస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ ర్యాంకులు సాధించిన రవీంద్ర బాలిక జూనియర్ కళాశాల విద్యార్థులు




**అక్షర వేదం/కోరుట్ల ఏప్రిల్ 22:** మెట్ పల్లి పట్టణంలోని రవీంద్ర బాలిక జూనియర్ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు.మొదటి సంవత్సరం బైపిసి లో ఉమ్మె హబీబా 440 కి గాను 437 మార్కులు,ఎంపీసీ లో పి.వర్షిణి 470 గాను 464 మార్కులు సీఈసీ లో దీబా తరన్నుమ్ 500 లకు గాను 490 మార్కులు సాధించి మండలంలోనే మొ దటి స్థానంలో నిలిచారు. ఇదే విధంగా రెండవ సంవత్సరం ఎంపీ సీ లో ఎన్. శ్రీ జ 1000 మార్కులకు గాను 990, బైపీసీ లో కే.రష్మిత 1000 కి గాను 988, రుషి త అఫీఫా 1000 కి 983 సిఇసి లో జైనా బ్ 1000 కి గాను 983 మార్కులు సా ధించి స్టేట్ టాపర్ లుగా నిలిచారు వీరి ని కళాశాల బృందం మరియు తల్లిదం డ్రులు అభినందించారు.

# మేడిపల్లిలో హైడ్రా అధికారులు సర్వే

**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి, ఏప్రిల్ 22:** పర్వతాపూర్ క్రిస్టియన్ ముస్లిం మైనారిటీ సమాధుల స్థలాన్ని మంగళవారం హైడ్రా అధికారులు మేడిపల్లి మండల రెవెన్యూ అధికారులతో కలిసి క్రిస్టియన్ ముస్లిం పెద్దల సమక్షంలో ఈడీ సర్వే నిర్వహించారు.ఈ సర్వేతో గత ఐదారేళ్లుగా సమాధుల స్థలం కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న క్రిస్టియన్,ముస్లింలకు భారీ ఊరట లభించినట్లయింది. సమాదులు ఉన్న భూమి సర్వే నిర్వహించగా ఇది సర్వే నెం 1 సీలింగ్ భూమిగా దాదాపు కరారు కావడంతో తమ ఇన్నేళ్ల పోరాటానికి పలితం దక్క పోతుందని,న్యాయమే గెలుస్తుందని భాదితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణి చేసిన ఎమ్మెల్యే

**● ఇల్లు లేని ప్రతి కార్మికునికి ఇల్లు కట్టించే బాధ్యత మీ కుటుంబ సభ్యుడిగా నాది: ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**



**అక్షరవేదం/గోదావరిఖని: ఏప్రిల్ 22:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్టిపీసీ టిటిఎస్ కాకతీయ కన్వెన్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ముఖ్యఅతిథిగా పాల్గొని పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పారిశుధ్య కార్మికులు నగర పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, వారి సేవలు అమూల్యమైనవని కొనియాడారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వం, తాను ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్మికుల అవసరాలను తీర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటామని, సదరు కార్మికుల సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్మికులకు నూతన దుస్తులు అందిస్తూ, వారి ఆరోగ్యం, రక్షణ, భద్రత పట్ల మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిష్టాత్మకంగా పని చేస్తోందని అన్నారు. కార్మికులకు మరిన్ని సౌకర్యాలు, భద్రతా పరికరాల కల్పనపై త్వరలోనే మరో సమావేశం నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జె అరుణశ్రీ, ప్రజా ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, మున్సిపల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంథని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల విద్యార్థుల ప్రతిభ






**అక్షర వేదం/మంథని:ఏప్రిల్ 22:** తెలంగాణలో ఇంటర్ బోర్డు మంగళవారం రోజున ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మధ్యాహ్నం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థుల హవా కొనసాగింది.నూనె మహేష్ కుమార్ ఎంపీసీ మొదటి సంవత్సరం 470 కి గాను 450 మార్కులు,కోలేటి అభినవ్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం 958/1000,జే.ఆదిత్య బైపిసి ద్వితీయ సంవత్సరం 966/1000,మొగిలి స్నేహవి ఎంపిహెచ్ డబ్ల్యు మొదటి సంవత్సరం 477/500,సిరి చందన ఎంపిహెచ్ డబ్ల్యు మొదటి సంవత్సరం 469/500,నర్ర రజిత ఎంపిహెచ్ డబ్ల్యు ద్వితీయ సంవత్సరం 903/1000 మార్కులు సాధించారు.అధికంగా మార్కులు సాధించిన వారిని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కోట ఉష ,అధ్యాపకులు, తల్లిదండ్రులు అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో విద్యను అందిస్తున్నామని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు అడ్మిషన్ పొందాలని సూచించారు.

# రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తుదారులను ఇంటర్వ్యూలకు ఆహ్వానం



**అక్షర వేదం/మంథని:ఏప్రిల్ 22:** రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులను ఎంపిక చేయడానికి ధరఖాస్తుదారులు ఎప్రిల్ 26 నుండి 29వరకు 3 రోజులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు.మంథని మున్సిపాలిటి కార్యాలయంలో ఆయా బ్యాంకు శాఖల అధికారులు నిర్వహించే ఇంటర్వ్యూలకు ధరఖాస్తు దారులు తాము ధరఖాస్తులో సూచించిన బ్యాంకుల వారీగా ఈ దిగువ చూపబడిన షెడ్యూలు ప్రకారం హాజరు కావాలని కోరారు.ఇంటర్వ్యూ తేదీలు 26 రోజున ఉ.10.00 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏడిబి మంథని 28 రోజున ఉ.10.00 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ మంథని 29న ఉ.10.00 యూనియన్ బ్యాంక్ టీజీబి కెనరా,కేడీసీసీ, ఐసిఐసిఐ మంథని బ్యాంకుల మిగిలిన అన్ని ఇతర బ్యాంకు శాఖలు రాజీవ్ యువ వికాసం పథకానికి ధరఖాస్తు చేసుకున్న వారు ఒరిజినల్ ధృవీకరణ పత్రాలు ఆధార్,పాన్ ఫోటో, బ్యాంక్ పాస్ బుక్,కుల ధృవీకరణ పత్రం,రేషన్ కార్డు ఆదాయ ధృవీకరణ పత్రం మొదలైనవి వెంట తీసుకొనివచ్చి ఇంటర్వ్యూలకు పురపాలక సంఘం మంథని కార్యాలయంలో హాజరు కావాలని కోరారు

# గోపాలపేట, రేవల్లిలో భూభారతి చట్టం ఏర్పాటు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్

**అక్షరవేదం/వనపర్తి:** గోపాలపేట మండలం, రేవల్లి మండల కేంద్రంలో భూభారతి చట్టం పై ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమం లో పాల్గొన్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభిబిలి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# చెరువుల మట్టిని ధ్వంసం చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**● కాటారం సబ్ డివిజన్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డికి పిటిషన్ అందజేత**



**అక్షర వేదం/కాటారం :** మండలం డివైఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ బీఎస్పీ పార్టీ జిల్లా ఆర్మేజింగ్ సెక్రటరీ బొడ్డు రాజేష్ కుమార్ వారి ఆరోపణ కాటారం మండల పరిధిలోని వివిధ చెరువులను రాత్రికి రాత్రే చెరువుల పరిరక్షణ నిబంధనలకు విరుద్ధంగా యాక్ట్ 1905ని ఉల్లంఘిస్తూ ఎటువంటి అనుమతులు లేకుండా కొంతమంది అక్రమార్కులు చెరువులను మట్టిని సుమారు ఇప్పటివరకు మూడు కోట్ల రూపాయలకు పైచిలుకు విలువ చేసే మట్టిని తరలించారు. దీని ద్వారా చెరువులు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని కాటారం పరిధిలోని పోతులవాయ్ శివారులోని నల్ల గుంట, విలాసాగార్ శంకరంపల్లి ,దేవరంపల్లి, పరికిపల్లి చెరువులలో ఈ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని తక్షణమే మట్టిని దోపిడీ చేస్తున్న వారిపై సమగ్ర విచారణ జరిపి తెలంగాణ ల్యాండ్ ఎంక్రోచ్మెంట్ చట్టం 1905 సెక్షన్ 5, 6,7, వాల్టా చట్టం 2001 సెక్షన్ 3, 4, 6 పర్యావరణ పరిరక్షణ చట్టం1986 సెక్షన్ 15 చెరువుల పరిరక్షణ నిబంధనలు ఉల్లంఘించి మట్టిని దోచుకుంటున్న వారిపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కాటారం డి ఎస్ పి కి ఇచ్చిన పిటిషన్ లో తెలిపినట్లు ఆయన తెలియజేశారు.అధికారులు పట్టించుకోకపోతే చెరువుల పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

**● కోరుట్ల నియోజకవర్గ ఎస్సీ, ఎస్టీ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు**



**అక్షర వేదం/కోరుట్ల ఏప్రిల్ 22:** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం కోరుట్ల నియోజకవర్గ ఎస్సీ ఎస్టీ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ను శాలువా కప్పి పూ ల మొక్క అందించి ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ 2024-25 ఆర్థిక సంవత్సరం కు గాను ఆస్తి పన్ను వసూలులో 88.83 శా తం వసూలు చేసి డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ టికె శ్రీదేవి నుండి అవా ర్డు అందుకున్నందుకు గాను అలాగే పట్ట ణంలో గల 7 అంబేద్కర్ విగ్రహాలకు క లర్లు వేయించి అంబేద్కర్ జయంతి జ రిపించాలని మార్చి నెలలో కమిషనర్ కు విజ్ఞత పత్రం అందించగ స్పందించి ఆ యన అంబేద్కర్ విగ్రహాలకు కలర్లు వే యించి మున్సిపల్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న ప్రశాంతంగా అంబేద్కర్ జయంతి జరిపించినందుకు ఆయనను సన్మానించినట్లు వారు తెలిపారు.సన్మానిం చిన వారిలో కోరుట్ల నియోజకవర్గ ఎస్సీ ఎస్టీ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షు డు బర్ల సాయన్న,ఉపాధ్యక్షులు బాల్క శంకర్రావు,బడే లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి మేకల హన్మ%శీ%డ్లు తదితరులున్నారు.

# ప్రభుత్వ బాలికల కళాశాల హవా



**అక్షర వేదం/మంథని:ఏప్రిల్ 22:** ఇంటర్ బోర్డ్ మంగళ వారం ప్రకటించిన ఫలితాల్లో మంథని లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థుల హవా కొనసాగింది. మొదటి సంవత్సరం ఏంపీసీ విభాగంలో గుండోజు శ్రీజ 470 మార్కులకు గాను 465 సాధించి ప్రభుత్వ కళాశాలల్లో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. అదే విధంగా హారిక 453/470, పెండ్యాల శ్రీనిధి, సిరి చందనలు 449/470, అక్షయ,మహాలక్ష్మి 449/470 మార్కులు,బైపిసి లో సుధేష్ణ 394/440 సాధించారు. ద్వితీయ సంవత్సరంలో సిఈ సిలో కోడెల అపర్ణ 903/1000, ఏం పీ సి లో శ్రీజ 886/1000 , బై పిసి లో హరిణి 837/1000 మార్కులు సాధించారు.అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం పూల బోకెలు అందజేసి అభినందనలు తెలిపారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా విద్యార్థులు పలితాలు సాధించడం గొప్ప విషయం అన్నారు. ప్రభుత్వ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బొల్లవరం శ్రీధర్ రావు,రావుల తిరుమల్, హనుమండ్ల నగేష్, గడ్డం మౌనిక ,సిబ్బంది కుక్కల రాజన్న,అనసూయ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# దేశ స్వాతంత్ర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య పాత్ర పోషించింది



**అక్షర వేదం/మంథని:ఏప్రిల్ 22:** దేశానికి స్వాతంత్ర్యం కోసం ప్రముఖ పాత్ర పోషించింది కాంగ్రెస్ పార్టీయే అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ ముగింపు కార్యక్రమాన్ని మంథని మండలం నాగేపల్లి, అడవిసోమన్ పల్లి గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యానికి పూర్వం స్వాతంత్ర్యం కోసం కొట్లాడింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.రాజీవ్ గాంధీ,ఇందిరా గాంధీ దేశం కోసం ప్రాణ త్యాగం చేశారని,వారి ఆశయాలను సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ముందుకు తీసుకెళుతున్నారన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతం పేరుతో రాజకీయం చేస్తుందని అన్నారు. అదేవిధంగా నరేంద్ర మోడి ఎన్నికలకు ముందు సామాన్యుల జన్ ధన్ ఖాతాల్లో రూ.15 లక్షలు జమచేస్తామని వాగ్దానం చేసి జమ చేయలేదని అన్నారు. గ్యాస్ సిలిండర్ కు రూ.500 నుంచి రూ.1200కు పెంచిందని అన్నారు. దేశానికి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ శ్రీరామ రక్ష అని అన్నారు. అంతేగాకుండా ఐటి,పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ వారి అడుగు జాడల్లో నడుస్తున్నామని అన్నారు.మంథని నియోజకవర్గం అభివృద్ధి మంత్రి శ్రీధర్ బాబుతోనే సాధ్యమవుతుందని రానున్న రోజుల్లో మంథని అభివృద్ధితో రూపురేఖలే మారుతాయన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్, మంథని మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పెంద్రి రమా,సురేష్ రెడ్డి నాయకులు కుడుదుల వెంకన్న,పేరవేన లింగయ్య,మంథని సత్యనారాయణ,వొడ్నాల శ్రీనివాస్,సాదుల శ్రీకాంత్,ఎరుకల ప్రవీణ్,బాపు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# బోడుప్పల్‌లో ఆరుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్

**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి, బోడుప్పల్, ఏప్రిల్ 22:** బొడుప్పల్ ఆర్ ఎన్ ఎస్ కాలనీలో ఒక ఇంటిని కిరాయి కి తీసుకొని ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా, మేడిపల్లి పోలీసు పట్టుకొని అదుపులోకి తీసుకొని వారి పై కేసు నోమోదు చేశామని సీఐ గోవింద్ రెడ్డి తెలిపారు. వారి నుండి నగదు క్యాష్ 3700 రూపాయలు, నాలుగు సెట్ల కార్డ్స్ మరియు ఐదు మొబైల్స్ ను పోలీసులు స్వాధీనం చేశారు.

# హసన్పర్తి-ఎల్లాపూర్ రోడ్డు విస్తరణకు చర్యలు



**అక్షర వేదం/హనుమకొండ, ఏప్రిల్ 22:** హసన్పర్తి మండల ఎమ్మార్వో ఆఫీస్ నుంచి ఎల్లాపూర్ గ్రామం వరకు రోడ్డు చిన్నగా ఉండి రోడ్డు ప్రమాదంలో చాలా మంది మరణిస్తున్నారనీ స్థానికుల అభ్యర్థన మేరకు వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సంబంధిత అధికారులతో వివరాలు తెప్పించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మరియు సంబంధిత రోడ్డు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వారు వెంటనే స్పందించి రోడ్డు ప్రమాదాల నుంచి కాపాడేందుకు తక్షణమే 2 కోట్ల నిధులు కేటాయించగా నేడు ప్రత్యక్షంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు, కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, నేషనల్ హైవే, పోలీస్, మున్సిపల్, ఎలక్ట్రికల్, అధికారులతో మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి స్వయంగా పర్యవేక్షించి అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. హనుమకొండ - కరీంనగర్ ప్రధాన రహదారిలోని నల్లగట్టు గుట్ట, పాత సినిమా టాకీస్, కట్టకోత మిషన్, పెద్ద చెరువు కట్ట సమీపంతో పాటు సీతంపేట క్రాస్ రోడ్ ప్రాంతాలలో నిత్యం తరచూ రోడ్డు ప్రమాదంలో జరుగుతూ చాలావరకు మరణిస్తున్నారనీ ఈ రోడ్డు మార్గంలో సెంట్రల్ లైటింగ్ మరియు డివైడర్లు లేకపోవడమే ప్రమాదాల కారణమని ఎమ్మెల్యే నాగరాజు దృష్టి సారించి ప్రభుత్వానికి ప్రతిపాదన పెట్టి 2 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి రోడ్డు వెడల్పు మరియు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని తెలియజేయడంతో స్థానిక ప్రజానికం హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే నాగరాజు గారికి నాయకులకు అధికారులకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. గత పాలకులు 10సం. లుగా ఎన్నో ప్రమాదాలు జరిగిన పట్టించుకున్న పాపాన పోలేదు కాని ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని దూర దృష్టితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులు తీసుకొస్తే బీజేపీ బిఆర్ఎస్ నాయకులు మేము తీసుకొచ్చామని చెప్పుకోవడం చాలా సిగ్గు చేటు అన్నారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన అధ్యక్షులు కనపర్తి కిరణ్, అయ్యాల రాంరెడ్డి, మండల, డివిజన్ గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తు అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**అక్షర వేదం/చిట్యాల, ఏప్రిల్ 22:** చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల /కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాసాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ మేకల రమేష్ సమక్షంలో ముందస్తు అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు ప్రిన్సిపాల్ మాట్లాడుతూఅందరికీ సమాన హక్కులు కల్పించి రాజ్యాంగాన్ని రూపొందించి భారత వ్యవస్థ ఒక అభ్యున్నతికి తోడ్పడే విధంగా అందరికి సమానమైన హక్కులను కల్పించిన యోధుడని కొనియాడారు అంబేద్కర్ జీవిత చరిత్ర చూసినట్లయితే చిన్నతనం నుండి ఎన్నో అవమానాలను అధిరోహించి తనకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని తన జీవితం కోసం గాక పరుల జీవితం కోసం ప్రాణాలర్పించిన మహానుభావుడని అటువంటి జ్ఞానిని యోధుడిని మనం ఎప్పటికీ మర్చిపోకూడదని అతని ఆశయాలను కొనసాగించాలని తెలియజేశారు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం అతనిలోని రామబాణాలని వాటిని అందరూ అనుభవించాలని తమ జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప త్యాగశీలని అన్నారు తదనంతరం తన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలను జరుపుకున్నారు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నీలం రవీందర్ ధనలక్ష్మి సమీరా వాణి రాజు శివ ఎండి కలీం పాషా పాల్గొన్నారు.

# ఐపిఎల్ లో రూ.27 కోట్లు, మరి బిసిసిఐ నుండి ఎంతొస్తుందో తెలుసా

అదృష్టమంటే టీమిండియా క్రికెటర్ రిషబ్ పంత్ ది. ఇటీవలే ఇండియన్ ప్రీమియర్ లీగ్ వేలంలో అత్యధిక ధరకు అమ్ముడుపోయాడు. అతడిని రూ.27 కోట్లకు కొనుగోలు చేసి లక్నో సూపర్ జాయింట్స్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. ఇలా ప్రస్తుతం ఐపిఎల్ లో అత్యంత ఖరీదైన ఆటగాడిగా ఉన్న పంత్ కు బిసిసిఐ కూడా బంపరాఫర్ ఇచ్చింది. బిసిసిఐ నిర్ణయంతో పంత్ కు మరో రూ.5 కోట్లు కలిసివస్తున్నాయి. ఇలా ఐపిఎల్, బిసిసిఐ కాంట్రాక్ట్ ద్వారా పంత్ భారీగా సంపాదిస్తున్నాడు... స్టార్ ఆటగాళ్లకు దక్కని అవకాశాలు పంత్ కు వస్తున్నాయి. తాజాగా భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ 2024-25 వార్షిక కేంద్ర కాంట్రాక్ట్ జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో మొత్తం 34 మంది ఆటగాళ్ళు ఉన్నారు. నలుగురు ఆటగాళ్లకు గ్రేడ్, ఆరుగురికి గ్రేడ్, ఐదుగురికి గ్రేడ్, 19 మందికి %జ% గ్రేడ్ లభించింది. వరుణ్ చక్రవర్తి, అభిషేక్ శర్మ, హర్షిత్ రాణా, నితీష్ కుమార్ రెడ్డి వంటి కొత్త ఆటగాళ్ళు జట్టులోకి వచ్చారు. వీళ్ళందరికీ గ్రేడ్ లభించింది. రిషబ్ పంత్ గ్రేడ్ నుండి గ్రేడ్ కి ప్రమోట్ అయ్యాడు. అంటే ఇంతకాలం అతడు బిసిసిఐ నుండి రూ.3 కోట్లు అందుకుంటే ఇకపై రూ.5 కోట్లు అందుకోనున్నాడు. ఇషాన్ కిషన్, శ్రేయాస్ అయ్యర్ తిరిగి జట్టులోకి వస్తారా లేదా అనే అనుమానాలున్నాయి.. ఈ సమయంలో ఇద్దరు ఆటగాళ్లకు బిసిసిఐ కేంద్ర కాంట్రాక్ట్‌లో చోటు కల్పించింది. 2023-24 కాంట్రాక్ట్ జాబితాలో ఇద్దరూ ఉన్నారు... కానీ కొన్ని కారణాల వల్ల వాళ్ల కాంట్రాక్ట్ రద్దు




అయ్యింది. బిసిసిఐ రూల్స్ ప్రకారం దేశవాళీ క్రికెట్ ఆడకపోవడమే వారి కాంట్రాక్ట్ రద్దుకు ప్రధాన కారణం. అయ్యర్ ఛాంపియన్స్ ట్రోఫీలో అద్భుతంగా రాణించాడు... ప్రస్తుతం జరుగుతున్న ఐపిఎల్లో కూడా అతని బ్యాట్ నుండి పరుగులు వచ్చాయి. అదేవిధంగా ఇషాన్ కూడా దేశవాళీ క్రికెట్‌లో బాగా ఆడాడు. దీంతో వారిని తిరిగి కాంట్రాక్ట్ జాబితాలో చేర్చారు.టీమిండియా సీనియర్లు రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా, విరాట్ కోహ్లీ 2024 టీ20 ప్రపంచ కప్ తర్వాత ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. అయినప్పటికీ బిసిసిఐ వారిని గ్రేడ్‌లో ఉంచింది. అంటే ఈ ముగ్గురు ఆటగాళ్లు రాబోయే కొంతకాలం వరకు భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ ప్రణాళికలో భాగంగా ఉంటారు. ఇందుకోసం వీరికి రూ.7 కోట్ల సాలరీ ఇస్తుంది బిసిసిఐ.ఈ కొత్త కేంద్ర కాంట్రాక్ట్ అక్టోబర్ 2024 నుండి సెప్టెంబర్ 2025 వరకు ఉంటుంది. ఈకాలంలో వారివారి గ్రేడ్ ఆధారంగా బిసిసిఐ నుండి డబ్బులు లభిస్తాయి.బిసిసిఐ విడుదల చేసిన కొత్త కేంద్ర కాంట్రాక్ట్ జాబితాలో ఆటగాళ్ల లాభనష్టాల గురించి మాట్లాడితే... ఆస్ట్రేలియా పర్యటనలో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన రవిచంద్రన్ అశ్విన్‌ను కాంట్రాక్ట్ నుండి తొలగించారు. శార్దూల్ ఠాకూర్, ఆవేష్ ఖాన్‌లను కూడా జాబితా నుండి తొలగించారు, ఎందుకంటే వారు గత ఏడాదిలో టీమ్ ఇండియా తరపున ఎక్కువ మ్యాచ్‌లు ఆడలేదు. జితేష్ శర్మ కూడా తన స్థానాన్ని కోల్పోయాడు, దీనికి ప్రధాన కారణం సంజు శాంసన్ జట్టులో ఉండటమే. కెఎస్ భరత్ కూడా జాబితా నుండి బయటకు వెళ్లిపోయాడు. అయితే రిషభ్ పంత్‌కు మాత్రం ప్రమోషన్ లభించింది... అతన్ని గ్రేడ్‌కు మార్చారు.గ్రేడ్ లో ఎలాంటి మార్పులు లేవు... రూ.7 కోట్ల వార్షిక కాంట్రాక్ట్ గల ఈ గ్రేడ్ లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా కొనసాగుతున్నారు. ఈ కేటగిరీ అన్ని ఫార్మాట్లలో ఆడే కీలక ఆటగాళ్లకు ప్రత్యేకం.కారు ప్రమాదం నుండి పూర్తిగా కోలుకుని టీమిండియా లో చేరిన పంత్ గతంలో గ్రేడ్ లో ఉంటే ప్రస్తుతం గ్రేడ్ (రూ.5 కోట్లు) లో చేరాడు. అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్ అయిన రవిచంద్రన్ అశ్విన్ స్థానంలో పంత్ వచ్చాడు. బిసిసిఐ నలుగురు కొత్త ఆటగాళ్లకు గ్రేడ్ కాంట్రాక్ట్స్ ఇచ్చింది... వీరిలో మన తెలుగబ్బాయి నితీష్ కుమార్ రెడ్డితో పాటు హర్షిత్ రానా, అభిషేక్ శర్మ, వరుణ్ చక్రవర్తి ఉన్నారు.

# సన్ రైజర్స్ హైదరాబాద్ ఆ కుర్చీని మడత పెట్టి



దేశంలో ఇప్పుడు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సందడి నడుస్తోంది. మొత్తం 200 మంది అంతర్జాతీయ, జాతీయ క్రికెటర్లు భారత్ లోని వివిధ నగరాల్లో ఐపీఎల్ మ్యాచ్ ల కోసం బస చేశారు. మరోవైపు వీరంతా వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటూ అభిమానులను అలరిస్తున్నారు.సినిమాలు.. క్రీడలు చాలా దగ్గరి సంబంధం ఉన్నవి అనే సంగతి తెలిసిందే. గత కొన్ని సీజన్ల నుంచి ఈ బంధం బహిరంగంగా కనిపిస్తోంది. ఉదాహరణకు పాన్ ఇండియా సినిమాగా రికార్డు బద్దలు కొట్టిన పుష్ప-1లోని తగ్గేదేలే మేనరిజంను ఆస్ట్రేలియా బ్యాట్స్ మన్ డేవిడ్ వార్నర్ చాలాసార్లు మైదానంలో చేసి చూపాడు.తాజాగా సన్ రైజర్స్ జట్టులోని గత ఏడాది వచ్చిన తెలుగు సినిమా 'గుంటూరు కారం'లోని బాగా పాపులర్ అయిన పాట 'ఆ కుర్చీని మడతపెట్టి' పాటకు స్టెప్పు లేశారు.హైదరాబాద్ లోనే అనుకుంటా.. ఎక్కడ జరిగిందో కానీ.. ఓ కార్యక్రమంలో సన్ రైజర్స్ హైదరాబాద్ క్రికెటర్లు ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ కిషన్, తెలుగు ఆల్ రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.అక్కడ భారీ తెర మీద గుంటూరు కారంలోని ఆ కుర్చీని మడతపెట్టి సాంగ్ ప్లే అవుతుండగా ఇషాన్ కిషన్, నితీశ్ రెడ్డి స్టెప్పులేశారు. క్లాసెన్, హెడ్ దానిని ఎంజాయ్ చేశారు. ఇప్పుడీ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

కాగా, త్రివిక్రమ్ దర్శకత్వంలో 2024లో వచ్చిన గుంటూరు కారం సినిమాలో సూపర్ స్టార్ మహేశ్ బాబు హీరోగా నటించారు. మహేశ్ అందానికి తోడు కథ, కథనం, స్క్రీన్ ప్లే అన్నీ బాగున్నా.. టైమ్ మాత్రం బాగోలేక ఈ సినిమా ఫెయిల్యూర్ జాబితాలో చేరింది. అయితే, అప్పటి సినిమాల ప్రభావంతోనే ఇలా జరిగిందని కొందరు జస్టిఫికేషన్ ఇస్తుంటారు. టీవీ, ఓటీటీలో గుంటూరు కారం చూసినవారిలో చాలామంది ఆ సినిమాను ఫ్లాప్ అని అంటే ఒప్పుకోరు.. మరీ ముఖ్యంగా క్లయిమాక్స్ కు ముందుగా రాజమండ్రి రాగమంజరి అంటూ సాగుతూ 'ఆ కుర్చీని మడత పెట్టి' సాంగ్

# బంగారం కాదు, రాగి కొని పెట్టుకోండి



ఓ 50 ఏళ్ల క్రితం తులం బంగారం ధర రూ. 540 ఉండేది అంటే నమ్ముతారా. నమ్మడానికి ఆశ్చర్యంగా ఉన్నా ఇది నిజం. 1975లో భారతదేశంలో తులంగా బంగారం కేవలం రూ. 540కి లభించింది. మరి ఇప్పుడు తులం ఏకంగా లక్షకు చేరింది. దీంతో ఆ సమయంలో బంగారం కొనుగోలు చేసి ఉండింటే ఈరోజు ఎంత బిందాస్‌గా ఉండేవాళ్లమన్న ఆలోచన రావడం సర్వసాధారణం. అయితే ఇప్పుడు ఎంతో కొంత బంగారం కొనుగోలు చేసి పెట్టుకుందామన్న ఆ ఆలోచన చేయాలంటేనే భయపడే పరిస్థితి ఉంది. ఇన్వెస్టర్లు సైతం బంగారం జోలికి వెళ్లాలంటేనే భయపడుతున్నారు. అయితే రాగి భవిష్యత్తులో బంగారంగా మారనుందని విశ్లేషకులు చెబుతున్నారు. రాగి ఏంటి, బంగారంలా మారడం ఏంటని ఆలోచిస్తున్నారా.? అయితే ఈ స్టోరీలోకి వెళ్లాల్సిందే. భవిష్యత్తులో రాగి బంగారంగా మారనుందని చెప్పింది మరెవరో కాదు మల్టీ నేషనల్ మైనింగ్ సంస్థ వేదాంతా గ్రూప్ చైర్మన్ అనిల్ అగర్వాల్. ఈయన రాగిని నెక్స్ట్ గోల్డ్‌గా అభివర్ణించారు. భవిష్యత్తులో క్లీన్ ఎనర్జీ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన రంగాలలో రాగి ప్రాముఖ్యత భారీగా పెరగనుందని ఆయన అన్నారు.

ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక శక్తి మౌలిక సదుపాయాలు, ఏఐ, రక్షణ పరికరాలలో కాపర్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను ఆయన ప్రస్తావించారు. కెనడాలోని బారిక్ గోల్డ్ సంస్థ తన పేరులో గోల్డ్ పదాన్ని తొలగించి కేవలం 'బారిక్'గా మార్చడం గ్లోబల్ స్థాయిలో కాపర్ గనులపై పెరగనున్న ప్రాధాన్యతకు సంకేతంగా ఆయన చెప్పుకొచ్చారు. భారతీయులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అగర్వాల్ ఈ సందర్భంగా సూచించారు. రాగిపై దృష్టిపెట్టాలని పిలుపునిచ్చారు. వర్ధమాన పారిశ్రామికవేత్తలు, యువ పెట్టుబడిదారులు ఆశాజనకమైన, భవిష్యత్తు ఉన్న లోహాలపై దృష్టి సారించి ఈ అవకాశాన్ని స్వాధీనం చేసుకోవాలన్నారు. ఇక రాగి వంటి ముఖ్యమైన ఖనిజాలను ప్రోత్సహించేందుకు జాతీయ మిషన్‌ను ప్రారంభించాలని కూడా ఆయన సూచించారు.

ప్రస్తుతం కాపర్ వినియోగం భారీగా పెరుగుతోందని అగర్వాల్ తెలిపారు. దీనికి అనుగుణంగా ప్రపంచవ్యాప్తంగా కాపర్ గనులను పునరుద్ధరించాలని అన్నారు. రాగికి పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు ఈ చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

# పంజాబ్ ఆటగాడికి లిప్ లాక్ ఇచ్చిన ప్రీతి జింటా



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, దాని వల్ల కొన్ని అనర్థాలు కూడా ఉన్నాయి. ఏమాత్రం సంబంధం లేని వ్యక్తులను కలుసుకున్నట్టు ద్వారా చిత్రీకరిస్తున్నారు. క్రికెటర్ షమీ, టెన్నిస్ స్టార్ సానియా మీర్జాకు ద్వారా పెళ్లి చేశారు. అలాగే హీరో ప్రభాస్, హీరోయిన్ అనుష్కలకు పెళ్లి చేసి, పిల్లల్ని కూడా కన్నట్టుగా ద్వారా చూపించారు. చాలామంది సెలబ్రిటీలు బాధితులుగా మారుతున్నారు. తాజాగా ఈ లిస్ట్‌లో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రీతి జింటా కూడా చేరారు.తాజాగా సోషల్ మీడియాలో ప్రీతి జింటాకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. ఈ వీడియోలో ప్రీతి జింటా పంజాబ్ కెప్టెన్ అయ్యార్‌కు లిప్ లాక్ ఇచ్చినట్టుగా చిత్రీకరించారు. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట సంచలనంగా మారింది. ఈ వీడియోపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఇలాంటి వీడియోలు క్రియేట్ చేయడానికి సిగ్గుడాలంటూ నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెళ్లై, ఇద్దరు పిల్లలున్న మహిళను ఇలా చిత్రీకరిస్తారా అంటూ వారు ఫైర్ అవుతున్నారు. సెలబ్రిటీల పరిస్థితే ఇలా ఉంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని మహిళలు ప్రశ్నిస్తున్నారు.ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఇక ప్రీతి జింటా విషయానికి వస్తే.. ప్రీతి జింటా సైతం పంజాబ్ కింగ్స్ మ్యాచ్‌ల్లో సందడి చేస్తుంటారు. పంజాబ్ కింగ్స్ జట్టుకు ప్రీతి జింటా సహ యజమానిగా కొనసాగుతున్నారు.ప్రీతి జింటా జట్టు మ్యాచ్‌లలో తరచుగా కనిపిస్తూ, జట్టును ఉత్సాహపరుస్తూ ఉంటారు..ఈ ఏడాది జరుగుతున్న ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు అదరగొడుతుంది.ప్రీతి జింటా వ్యక్తిగత విషయానికి వస్తే.. ఆమె 2016లో అమెరికన్ వ్యాపారవేత్త జీన్ గుడ్‌ఎనఫ్‌ను వివాహం చేసుకున్నారు. దంపతులకు 2021లో సరోగసీ ద్వారా కవల పిల్లలు జన్మించారు. వీరికి ఒక బాబు (జై) , ఒక పాప (జియా) ఉన్నారు.ప్రస్తుతం ఆమె తన కుటుంబంతో లాస్ ఏంజెలెస్‌లో నివసిస్తున్నారు.

# జస్ట్ రూ.50 వేలు చెల్లించి టొయోటా ఫార్చ్యూనర్ కారు

ఇంజిన్‌తో వస్తుంది. అంతేకాకుండా 166 పవర్, 245 గరిష్ట టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. విశాలమైన 7 సీట్లు కలిగిన ఈ కారు కొనాలని చాలా మంది కలలు కంటారు. అందుకే టొయోటా చక్కటి ఈఎంఐ ప్లాన్ తో వినియోగదారుల ముందుకొచ్చింది.

టొయోటా ఫార్చ్యూనర్ బెస్ట్ ఫీచర్స్ కలిగిన చాలా మంది దీని ధర చూసి కొనేందుకు ముందుకు వచ్చే వారు కాదు. అందుకే టొయోటా సరసమైన ఆర్థిక ప్రణాళికతో వినియోగదారుల ముందుకొచ్చింది. టొయోటా ఫార్చ్యూనర్ ఆన్ రోడ్ ధర దాదాపు రూ.39.32 లక్షలు.అయితే కేవలం రూ.50,000 ముందస్తుగా చెల్లించి ఈ కారు ఇంటికి తీసుకెళ్ల వచ్చు. మిగిలిన రూ.38.82 లక్షలకు కారు లోన్ తీసుకోవచ్చు. మీరు 10 సంవత్సరాల వరకు లోన్ పెట్టుకుంటే నెలవారీ రూ.47,000 నుండి రూ.49,000



వరకు ఉంటుంది. వడ్డీ రేటును బట్టి ఇది సాధారణంగా 9 % నుండి 10 % వరకు మారుతుంది. లాంగ్ టర్మ్ పెట్టుకోవడం వల్ల బడ్జెట్ సమస్యలు రాకుండా ఉంటాయి. ఫార్చ్యూనర్ డ్రైవింగ్ లగ్జరీని ఆస్వాదించడానికి అవకాశం కలుగుతుంది. అయితే లోన్ ఇచ్చే సంస్థల మధ్య నిబంధనలు, షరతులు, వడ్డీ రేట్లు మారవచ్చు. లోన్‌ను త్వరగా తిరిగి చెల్లించాలనుకునే వారికి 7 సంవత్సరాల (84 నెలలు) వ్యవధి కూడా అందుబాటులో ఉంది. ఇలా చేస్తే నెలకు దాదాపు రూ.62,458 పడుతుంది. మీరు ప్రతి నెలా మంచి ఆదాయం సంపాదిస్తుంటే ఈఎంఐ విధానం సెలక్ట్ చేసుకోవడం బెటర్. ఇది మీకు లాంగ్ టర్మ్ లో వడ్డీ భారాన్ని తగ్గిస్తుంది. ఫార్చ్యూనర్ కేవలం స్టైల్ గురించి మాత్రమే కాదు. ఇది క్రూయిజ్ కంట్రోల్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, పవర్ అడ్జస్టబుల్ మల్టీ ఫంక్షన్ స్టీరింగ్ వీల్ వంటి అధునాతన ఫీచర్లను కలిగి ఉంది. వివిధ రంగుల్లో లభిస్తుంది.

# ఉప్పల్ స్టేడియంలో భారత మాజీ కెప్టెన్ కు హెచ్‌సీఏ షాక్




భారత మాజీ క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్ కు ఘోర అవమానం జరిగింది. హైదరాబాద్ ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలోని నార్త్ స్టాండ్ నుండి ఆయన పేరును తొలగించాలని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అంబుడ్స్‌మన్ జస్టిస్ ఈశ్వరయ్య హెచ్‌సీఏను ఆదేశించారు.అయితే, ఈ ఉత్తర్వులపై స్టే విధించాలని కోరుతూ భారత మాజీ కెప్టెన్ అజారుద్దీన్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించాలని యోచిస్తున్నాడు. సభ్య విభాగాలలో ఒకటైన లార్డ్స్ క్రికెట్ క్లబ్ దాఖలు చేసిన పిటిషన్ ఆధారంగా జస్టిస్ (రిటైర్డ్) ఈశ్వరయ్య ఈ నిర్ణయం తీసుకున్నారు. అజారుద్దీన్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం ద్వారా అప్పటి అధ్యక్షుడిగా తన పదవిని దుర్వినియోగం చేశాడని ఆరోపించడంతో పాటు ఇందులో విరుద్ధమైన ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. 99 టెస్టులు, 334 వన్డేలు ఆడిన మహ్మద్ అజారుద్దీన్ 2019 డిసెంబర్‌లో మాజీ హెచ్‌సీఏ అధ్యక్షుడిగా అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కూర్చుని నార్త్ స్టాండ్‌కు తన పేరు పెట్టాలనే తీర్మానాన్ని ఆమోదించారు. అయితే, ఒక అధ్యక్ష స్థానంలో ఉండి స్టేడియంలోని ఒక స్టాండ్ కు తన పేరును పెట్టాలనే నిర్ణయాలు తీసుకుని నిబంధనలను ఉల్లంఘించారని పిటిషన్‌లో ఆరోపించారు. విచారణ తర్వాత ఈ నిర్ణయం చెల్లదనీ, ఇందులో వ్యక్తిగత, విరుద్ధమైన ప్రయోజ నాలున్నాయని పేర్కొంటూ జస్టిస్ ఈశ్వరయ్య తీర్పును ఇచ్చారు.నిబంధనల ప్రకారం ఏదైనా ప్రతిపాదనను సాధారణ సమావేశం ఆమోదించాలి. 'ఈ ఉత్తర్వుపై స్టే విధించాలని నేను ఖచ్చి తంగా చట్టపరమైన సహాయం తీసుకుని హైకోర్టులో అప్పీల్ చేస్తాను' అని అజారుద్దీన్ తెలి పారు. ఒక భారత కెప్టెన్ పేరును తొలగించమని అడగడం సిగ్గుచేటు అంటూచేశారు.

# చమురు దిగుమతులు జూమ్..




**న్యూఢిల్లీ:** మన దేశ చమురు దిగుమతులు ఏటికేటికి పెరిగి పోతున్నాయి. గత ఆర్థిక సంవత్సరం (2024-25) భారత్.. విదేశాల నుంచి 24.24 కోట్ల టన్నుల ముడి చమురు దిగుమతి చేసుకుంది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం (2023-24)తో పోలిస్తే ఇది 4.2 శాతం ఎక్కువ. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మన మొత్తం చమురు అవసరాల్లో 89.1 శాతం దిగుమతుల ద్వారానే భర్తీ అయింది. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే ఇది అర శాతం ఎక్కువ. ఇదే సమయంలో దేశీయ చమురు ఉత్పతి మాత్రం 2.94 కోట్ల టన్నుల నుంచి 2.87 కోట్ల టన్నులకు పడిపోయింది.పెరిగిన భారం: 2024-25 ఆర్థిక సంవత్సరంలో చమురు, పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతి బిల్లు 15,630 కోట్ల డాలర్ల నుంచి 16,100 కోట్ల డాలర్లకు (సుమారు రూ.13.76 లక్షల కోట్లు) చేరింది. ఇదే సమయంలో గ్యాస్ దిగుమతులూ 15.4 శాతం పెరిగి 3,669.9 కోట్ల ప్రామాణిక ఘనపు మీటర్ల (ఎంఎంఎస్‌సీఎం)కు చేరాయి. కాగా దేశీయ గ్యాస్ ఉత్పత్తి 3,611.3 ఎంఎంఎస్‌సీఎంకు పడిపోయింది. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే ఇది 0.9 శాతం తక్కువ.ఇంధన స్టోరేజీలోకి రూ.4.79 లక్షల కోట్ల పెట్టుబడులు: మన దేశ ఇంధన స్టోరేజీ రంగం 2032 నాటికి భారీగా పెట్టుబడులను ఆకర్షించనుంది. ఇది ఎంత లేదన్నా రూ.4.79 లక్షల కోట్ల వరకు ఉంటుందని ఇండియా ఎనర్జీ స్టోరేజీ అలయెన్స్ (ఐఈఎసఏ) అంచనా. 2026-32 మధ్య కాలంలో ఈ రంగం ఐదింతలు పెరగనుంది. టెక్నాలజీ నవకల్పనలతో గత రెండున్నర సంవత్సరాల్లో నెలకు ఒక మెగావాట్ ఇంధన స్టోరేజీ ఖర్చులు రూ.10 లక్షల నుంచి ఐఈఎసఏ తెలిపింది.

# ఒక్క రోజులోనే భారీగా పెరిగిన బంగారం



ప్రపంచ ఆర్థిక అస్థిరత కారణంగా భారతదేశంలో బంగారం ధర భారీగా పెరుగు తోంది. ముఖ్యంగా అక్షయ తృతీయ దగ్గరప డుతోంది. ఈ సమయంలో కనీసం గ్రాము బంగారం అయినా కొనాలని చాలా మంది భారతీయులు అనుకుంటూ ఉంటారు. కానీ, వారి ఆశలకు బంగారం ధర కళ్లెం వేస్తోంది. రోజు రోజుకీ ధర ఆకాశాన్ని అంటుంది. తాజాగా ఒక్క రోజులోనే భారీగా పెరిగింది. మరి, ఇప్పుడు ధర ఎంత పెరిగింది..? ఎంతకు చేరుకునే అవకాశం ఉంది అనే విషయాలు తెలుసుకుందాం..ఇప్పటికే బంగారం ధర రూ.లక్షకు చేరువలో ఉంది. మరి కొద్దిరోజుల్లో అది రూ.1.25 లక్షల దాకా కూడా వెళ్లే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అదే జరిగితే సామాన్యుల బంగారం కొనాలనే కోరిక ఎప్పటికీ కోరికగానే మిగిలిపోతుంది.గత ఐదు సంవత్సరాల్లో, బంగారం ధర 110% కంటే ఎక్కువ పెరిగింది. ఇది ఏప్రిల్ 2020లో 10 గ్రాములకు రూ.44,906గా ఉండగా, ఏప్రిల్ 2025లో రూ.95,239కి చేరుకుంది. వాణిజ్య వివాదాలు,అమెరికా మాంద్యం ముప్పు వంటి అనేక ప్రపంచ ఆర్థిక కారకాల వల్ల ఈ ధర పెరుగుదలకు కారణమని నిపుణులు చెబుతున్నారు.అంతర్జాతీయ బంగారం ధర ఔన్స్‌కు 3,700కి చేరుకుంటుందని, వాణిజ్య ఉద్రిక్తతలు మరింత పెరిగితే4,500కి చేరుకుంటుందని గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా వేసింది.

# ఈ వారం నిలదొక్కుకుంటేనే



దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారం మిశ్రమంగా కదలాడే అవకాశాలున్నాయి. డొనాల్డ్ ట్రంప్ టారిఫ్స్‌కు విరామం ప్రకటించటంతో గత వారం దుమ్ము రేపిన మార్కెట్లు ఈ వారం పుంజుకుంటే నిలదొక్కుకున్నట్టే. ఇక ప్రపంచ మార్కెట్లతో సంబంధం లేకుండా దేశీయ మార్కెట్లు స్థిరంగా కొనసాగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఐటీ, ఇన్‌ఫ్రా, మెటల్స్, ఆటోమొబైల్ యాన్సిలరీ రంగాల షేర్లు బలహీనంగా ఉన్నా బ్యాంకింగ్, ఫైనాన్స్, ఏవియేషన్, షిప్ బిల్డింగ్, టెలికాం రంగ షేర్లు బుల్లిషగా ఉన్నాయి. నిఫ్టీ 23,850 ఎగువన నిలదొక్కుకోవటం కీలకం. అంతర్జాతీయ పరిణామాలు, ట్రంప్ వ్యాఖ్యలపై అప్రమత్తంగా ఉండటం మంచిది.స్టాక్ రికమండేషన్స్ఎన్‌టీపీసీ గ్రీన్: గత డిసెంబరు నుంచి డౌన్‌ట్రెండ్‌లో పయనిస్తున్న ఈ షేరు ప్రస్తుతం ఐపీఓ స్థాయి వద్ద కదలాడుతోంది. మంచి బేస్ ఏర్పడింది. మూమెంటమ్, డెలివరీ వాల్యూమ్ క్రమంగా పెరుగుతోంది. గత గురువారం రూ.108 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.100/105 శ్రేణిలో పొజిషన్ తీసుకుని రూ.135/145 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.95 స్థాయిని స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

# స్టాక్ మార్కెట్లో వరుసగా ఐదో రోజూ లాభాలే లాభాలు



వారం ఆరంభంలోనూ భారత స్టాక్ మార్కెట్లలో బుల్ ర్యాలీ కొనసాగింది. దీంతో వరుసగా ఐదు సెషన్లలో భారత మార్కెట్ సూచీలు లాభాలతో ముగిసి నట్లైంది. బీఎస్‌ఈ సెన్సెక్స్ 855.30 పాయి ంట్లు లేదా 1.09 శాతం పెరిగి 79,408.50 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ కూడా 273.90 పాయింట్లు లేదా 1.15 శాతం పెరిగి 24,125.55 వద్ద ముగిసింది. బ్యాంక్ నిఫ్టీ ఇవాళ్టి సెషన్లో కూడా భారీగా పెరిగింది. 1,014.30 పాయింట్లు లేదా 1.87 శాతం పెరిగి 55,304.50 దగ్గర స్థిరపడింది.మరోవైపు నిఫ్టీ మిడ్ క్యాప్ 100, నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 వరుసగా 2.50 శాతం, 2.21 శాతం లాభాలతో ముగిశాయి.బీఎస్ఈ సెన్సెక్స్ వరుసగా ఐదు ట్రేడింగ్ సెషన్లలో 7.5 శాతం లేదా 5,562 పాయింట్లు లాభపడగా ఎన్ఎస్ఈ నిఫ్టీ 50 ఇండెక్స్ 7.7 శాతం లేదా 1,726 పాయింట్లు పెరగడం విశేషం. బ్యాంకింగ్ రంగ షేర్లు, ఐటీ, ఆటో రంగాల్లో భారీ కొనుగోళ్లతో బెంచ్ మార్క్ ఇండియన్ ఈక్విటీ సూచీలు బుల్ ర్యాలీని కనబరిచాయి. టెక్ మహీంద్రా, ఇండస్ఇండ్ బ్యాంక్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు 4.91 శాతం వరకు లాభపడ్డాయి. ఇక, సెన్సెక్స్‌లోని 30 షేర్లలో 23 షేర్లు ఇవాళ లాభాల్లో ముగియడం మరో విశేషం.మొత్తంగా ఇవాళ (సోమవారం) 91 స్టాక్‌లు 52 వారాల గరిష్ట స్థాయిని తాకాయి.బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, భారతీ లాభాల్లో ముగిశాయి.

# చుట్టాలను అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లదే: పొంగులేటి



**అక్షర వేదం/భూపాల్ పల్లి :** మంగళవారం హైదరాబాద్ డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, గృహ నిర్మాణ శాఖ ఎండి విపి గౌతం, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్, సిసిఎల్ఎ డైరెక్టర్ మకరంద్ తోకలిసి భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ఆర్ఎస్ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, డిపిఓ నారాయణ రావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆర్డిఓ రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ భారతి పైలెట్ మండలాలుగా ఎంపిక నాలుగు మండలాల్లో 5,905 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. మే మొదటివారంలో మరో 28 మండలాల్లో భూ భారతి పైలట్ మండలాలను ఎంపిక చేస్తామని, ఆయా మండలాల తహశీల్దార్లు, డిటీలకు వర్కు షాపు నిర్వహిస్తామని తెలిపారు. యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక పూర్తి చేసి ఇంచార్జ్. మంత్రి ఆమోదం తీసుకోవాలని సూచించారు. ప్రతిసోమవారం బిల్లుల చెల్లింపు జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపికకు ప్రతి 200 దరఖాస్తులకు ఒక గెజిటెడ్ అధికారిని విచారణ అధికారిగా నియమించాలని అన్నారు. ఎల్ ఆర్ ఎస్ గడువు పెంచబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి చట్టం అమలుపై కలెక్టర్లు మరింత శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజల మేలుకోసమే భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని ఈ చట్టాన్ని అమలు చేయయాల్సిన బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. భూభారతి చట్టంపైనే కాకుండా ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ కార్యక్రమాలపై లోతుగా అధ్యయనం చేసి ప్రజల్లోకి వెళ్లాలని కలెక్టర్లకు సూచించారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ అమలు చేస్తున్న నాలుగు మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాలకు గాను 16 గ్రామాల్లో ఈ నెల 17వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఇప్పటివరకు ఈ సదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో 1076, నారాయణపేట జిల్లా మద్దూర్ లో 233, కామారెడ్డి జిల్లా లింగం పేటలో 810, ములుగు జిల్లా వెంకటాపురంలో 3786 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ నెల 30వ తేదీలోగా పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులను పూర్తిచేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ నాలుగు పైలట్ మండలాల్లో వచ్చిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మే మొదటి వారంలో హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లోని ఒక్కో మండలాన్ని పైలట్ మండలంగా తీసుకొని 28 మండలాల్లో భూభారతి చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. దీనికి ముందు ఆ నాలుగు మండలాల్లోని తహశీల్దార్ నేతృత్వంలోని అధికారుల బృందం, ఈ 28 మండలాల్లోని తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, మరో ఇద్దరు అధికారులకు భూ భారతి చట్టంపై వర్క్‌షాపు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 605 మండలాలకు గాను 159 మండలాల్లో భూ భారతిపై అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. సిసిఎల్ఎ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను కూడా పైలట్ మండలాల్లోని రెవెన్యూ సదస్సులలో చేర్చాలని సూచించారు. ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకుని పేద వాళ్ళు ఇబ్బందులు. పడకుండా యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మే మొదటివారంలోగా పూర్తిచేసి నిర్మాణాలను చేపట్టి వేగవంతం చేయాలని మంత్రి కలెక్టర్లను ఆదేశించారు. నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున లబ్దిదారులను ఎంపిక చేయాలని, 200 దరఖాస్తులకు ఒక గెజిటెడ్ అధికారిని నియమించి ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, అనర్హులను ఎంపిక చేస్తే ఆ గెజిటెడ్ అధికారి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగితేనే డబ్బులు విడుదల చేయాలని సూచించారు. నిర్మాణ దశలను బట్టి లబ్దిదారులకు ప్రతి సోమవారం వారి బ్యాంక్ ఖాతాలకు నేరుగా డబ్బులను జమచేస్తామని అన్నారు. లబ్దిదారులకు తక్కువ ధరకు స్టీల్, సిమెంట్ ఇచ్చేవిధంగా త్వరలో పరిశ్రమల శాఖామంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయా పరిశ్రమల యాజమానులతో సమావేశం నిర్వహిస్తామని వెల్లడిం చారు. ఆదిలాబాద్ , జగిత్యాల , నిజామాబాద్ వనపర్తి, మంచిర్యాల, గద్వాల మొత్తం 11 జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ఆశించిన స్థాయిలో లేదని మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎల్. ఆర్ .ఎస్. గడువు పెంచబోం ఎల్ ఆర్ ఎస్ కు గడువు ఈ నెల 30 వ తేదీతో ముగుస్తుందని మరోసారి గడువు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని మంత్రి స్పష్టం చేశారు. ఇంకా వారం రోజుల వ్యవధి మాత్రమే ఉందని తెలిపారు.

# అనురాగ్, అరిజోనా విశ్వవిద్యాలయం మధ్య కీలక ఒప్పందం




**హైదరాబాద్, ఏప్రిల్ 22 (అక్షర వేదం) :** అనురాగ్ విశ్వవిద్యాలయం, అరిజోనా స్టేట్ విశ్వవిద్యాలయం మధ్య కీలక భాగస్వామ్య ఒప్పందం కుదిరింది. భారతీయ విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను సులభతరం చేయడం ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశం. తద్వారా విద్యార్థులు కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్, వ్యాపారం, మేనేజ్‌మెంట్ వంటి రంగాల్లో బ్యాచిలర్ లేదా మాస్టర్ డిగ్రీలను సాధించే అవకాశం పొందుతారు. భారత్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయం ఇంటర్నేషనల్ కాలేజీలో విద్యార్థులు తమ చదువును ప్రారంభించి, తర్వాత అమెరికాలోని ఏఎస్ యూలో తమ డిగ్రీని పూర్తి చేయవచ్చు. అలా 40 శాతం వరకు ఖర్చును ఆదా చేస్తూ, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన డిగ్రీని సులభంగా పొందవచ్చు. ఈ భాగస్వామ్యం అంతర్జాతీయ విద్యకు అవకాశాలను పెంచుతుంది. దేశాల మధ్య సహకారాన్ని బలోపేతం చేస్తుంది. ప్రపంచీకరణ వేగంగా జరుగుతున్న ఈ కాలంలో విద్యార్థులు విజయవంతంగా ఎదగడానికి అవసరమైన సామర్థ్యాలను అందిస్తుంది. స్పష్టమైన, ఖర్చు తగ్గించే విద్యను అందించడంతోపాటు, ఇది విద్యార్థులకు అంతర్జాతీయ అనుభవాన్ని కలిగిస్తుంది. పోటీతత్వ ప్రపంచంలో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలను అందిస్తూ, అంతర్జాతీయ విద్యను తక్కువ ఖర్చుతో అందుబాటులోకి తెస్తుంది. ఈ సందర్భంగా అనురాగ్ విశ్వవిద్యాలయం, ఏఎస్‌యూ సంయుక్తంగా హైదరాబాద్‌లో ఒక ముఖాముఖి సమావేశాన్ని నిర్వహించాయి. ఈ సమావేశంలో అమెరికా కాన్సులేట్, ఎడ్యుకేషన్ యూఎస్ఏ, హైదరాబాద్‌లోని ప్రముఖ అంతర్జాతీయ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, కౌన్సెలర్లు పాల్గొన్నారు. ఈ భాగస్వామ్యం భారతీయ విద్యార్థుల విద్యా, వృత్తిపరమైన భవిష్యత్తును రూపొందించే అవకాశాలను ప్రదర్శించింది. చైర్మన్, అనురాగ్ విశ్వవిద్యాలయం డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఒప్పందం తక్కువ ఖర్చుతో, ఉన్నత నాణ్యత కలిగిన అంతర్జాతీయ విద్యను అందించా లనే తమ సంకల్పాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఏఎస్ యూలో చేరేందుకు సులభమైన మార్గాలను సృష్టించడం ద్వారా, భారతీయ విద్యార్థులు ప్రపంచ స్థాయిలో విజయం సాధించే సామర్థ్యాన్ని పొందుతారని తెలిపారు. గ్లోబల్ పార్టనర్‌షిప్ డెవలప్‌మెంట్, ఏఎస్‌యూ సీనియర్ డైరెక్టర్ క్రిస్ జాన్సన్ మాట్లాడుతూ ఇది భాగస్వామ్యం కంటే ఎక్కువ, ప్రపంచ ఆవిష్కరణలకు శక్తివంతమైన కూటమి అన్నారు. ఏఎస్ యూ, అనురాగ్ విశ్వవిద్యాలయం అడ్డంకులను ఛేదించి భవిష్యత్తును కలిసి నిర్మిస్తున్నాయని అన్నారు. ఇక్కడ ప్రారంభమయ్యేది కేవలం మార్పు కాదని ఇది ప్రపంచ స్థాయిలో పరివర్తన అన్నారు. ఈ సహకారం అనురాగ్ విశ్వవిద్యాలయం, ఏఎస్‌యూని భారతీయ విద్యార్థులకు తక్కువ ఖర్చుతో, అత్యుత్తమ విద్యను అందించే విశ్వ విద్యాలయాలుగా నిలిపి విద్యార్థుల గ్లోబల్ విజయానికి బాటలు వేస్తుందన్నారు.

# ఏడాదిలోనే కాంగ్రెస్ పాలన అభాసుపాలు!

- కాంగ్రెస్ దానికదే భూస్థాపితం
- రజతోత్సవం ఇంటింటి పండగ
- గులాబీ కుంభమేళా విజయవంతం చేయండి
- మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



**అక్షర వేదం/హనుమకొండ, ఏప్రిల్ 22:** ఏడాది కాలంలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనా పూర్తిగా అభాసుపాలయిదని, ఆరోగ్యారెంటీలలో ఏ ఒక్కటి అమలు చేయలేకపోయారని, తెలంగాణ ప్రజల్ని వంచించి మోసం చేసారని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఈ నెల 27 న జరగనున్న భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభ ఏర్పాట్లను అయన మాజీ ఎమ్మెల్యేలు వొడితల సతీష్ కుమార్, వినయ్ భాస్కర్ లతో కలిసి పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నిజ స్వరూపాన్ని ప్రజలు గమనించారని, కాంగ్రెస్ పార్టీని ఎవరూ ఏమీ చేయాల్సిన అవసరం లేదని.. దానికదే భూస్థాపితం అవుతుందని అయన ఎద్దేవా చేసారు. రజతోత్సవ సభ గులాబీ కుంభమేళా అని అయన అభివర్ణించారు. ఇది ఇంటింటి పండగ అని, లక్షలాది మంది తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ట్రాఫిక్ కు, సభకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయని వెల్లడించారు. దేశంలో ఎన్నో పార్టీలు ఉన్నాయని, కానీ బి ఆర్ ఎస్ పార్టీ ప్రత్యేకత వేరని, రాష్ట్ర సాధన కోసం ఉద్యమించి, రాష్ట్రాన్ని సాధించి దాని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లిన పార్టీ బి ఆర్ ఎస్ అని అన్నారు. కేసీఆర్ నాడు డిప్యూటీ స్పీకర్ పదవికి, శాసన సభ్యత్వానికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించారని గుర్తు చేసారు. తొలి దశ ఉద్యమంలో 400 మంది విద్యార్థులు అమరులయ్యారని, 1972 లో 13 స్థానాలు గెలిచినా.. జాతీయ పార్టీలకు లొంగిపోయిన చరిత్ర చూశామని అన్నారు. కేసీఆర్ ఎన్నో సభలు, కార్యక్రమాలు నిర్వహించి తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యం చేసారని, సకలజనుల సమ్మె లాంటి కార్యక్రమాల ద్వారా సబ్బండ వర్ణాలను ఉద్యమంలో భాగస్వాములను చేసారని గుర్తు చేసారు. కేసీఆర్ ఆమరణ దీక్షను, ఉద్యమానికి దిగివచ్చిన కేంద్రం నాడు తెలంగాణ ప్రకటన చేసిందన్నారు. పదేళ్లలో తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ రాష్ట్రాన్ని ఎన్నో పథకాలతో అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కేసీఆర్ కిట్, గురుకుల పాఠశాలలు, కాళేశ్వరం ప్రాజెక్టు, రైతు బంధు, రైతు బీమా వంటి పథకాల ద్వారా తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపారని ప్రశంసించారు. కాంగ్రెస్ పార్టీకి నమ్మి ఓటేస్తే నట్టేట ముంచారని, తమకు కేసీఆర్, బి ఆర్ ఎస్ పాలన శ్రీరామ రక్ష అని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గండ్ర పరామర్శ





**అక్షర వేదం/భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 22:** భూపాలపల్లి మున్సిపాలిటీ పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి బోడ పద్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. అలాగే, 20వ వార్డు మాజీ కౌన్సిలర్ చల్లా రేణుక కూడా ప్రమాదంలో గాయపడ్డారు. ఈ ఇద్దరినీ భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మంగళవారం పరామర్శించారు. అంతేకాకుండా, ఇటీవల 20వ వార్డు అధ్యక్షుడు మల్లారెడ్డి గారి తండ్రి మరణించగా, గండ్ర వెంకట రమణా రెడ్డి వారి కుటుంబ సభ్యులను కూడా కలిసి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఎక్సైజ్ ఆధ్వర్యంలో వాహనాల వేలం

**అక్షర వేదం/పరకాల, ఏప్రిల్ 22 :** ఎక్సైజ్ స్టేషన్ పరకాల నందు వివిధ నేరాల పై పట్టుబడిన వాహనాలను జిల్లా ప్రో., ఎక్సైజ్ అధికారి వరంగల్ రూరల్ ఆదేశను ప్రకారం తేదీ. 24.4.2025 ( గురువారం ) రోజున ఉదయం 11:00 గంటలకు ప్రో.,ఎక్సైజ్ స్టేషన్ పరకాల నందు వేలం వేయ బడునని,కావున ఆసక్తి కలిగినవారు ప్రో.ఎక్సైజ్ స్టేషన్ పరకాల నందు వాహనం అప్ సెట్ ప్రైస్ పై 50% డిపాజిట్ గా చెల్లించి వేలం లో పాల్గొనవచ్చని ఎక్సైజ్ సిఐ తాతాజీ తెలిపారు.

## బిజెపి ఆధ్వర్యంలో చలో బస్తీ కార్యక్రమం





**అక్షర వేదం/పరకాల, ఏప్రిల్ 22:** భారతీయ జనతా పార్టీ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా నిర్వహిస్తున్న గావ్ చలో బస్తీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పరకాల పట్టణంలోని 21 వార్డులో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది ఈ వార్డులో ఉన్నటువంటి సంఘ ప్రముఖులను, ప్రజలను కలిసి దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతోపాటు భారతదేశ అభివృద్ధిలో ప్రథమ పాత్ర పోషిస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కొరకు కృషి చేస్తున్నారు సబ్ కాసా ద్ సబ్కా వికాస్ నినాదంతో భారతదేశాన్ని ప్రజలు ఒకతాటి మీదికి తీసుకొస్తూ2047 వరకు భారతదేశాన్ని వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు తీసుకుపోతున్నారు ప్రజలకు వివరించడం జరిగినది. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శ ఆర్ పి జయంతి లాల్, ఈ వార్డ్ ఇంచార్జ్ వెలిశెట్టి శారదగారు అదేవిధంగా మేకల రాజవీరు బూత్ అధ్యక్ష మరాటి నర్సింဂ ూరావు మెంతుల సురేష్. సుర రాజయ్య. స్వామి. సీనియర్ నాయ కుడు బండి సమ్మయ్య కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇంటర్ ఫలితాల్లో సతీష్ జూనియర్ కాలేజ్ ప్రభంజనం

**అక్షర వేదం/పరకాల, ఏప్రిల్ 22:** ఇంటర్మీడియట్ ప్రకటించిన పరీక్ష ఫలితాలలో మంగళవారం సతీష్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభకరబరిచారు. ద్వితీయ సంవత్సరం BiPC విభాగంలో 1000 మార్కులకు గాను MD. జియానిషత్ 951 మార్కులు ఇది విభాగంలో MD మాహినే 947 మార్కులు, మమతా చౌదరి 909 మార్కులు, CEC విభా గంలో ధనలక్ష్మి చౌదరి 880 మార్కులు సాధించి కళాశాల టా పర్లుగా నిలిచారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళా శాల (ప్రిన్సిపల్ K. జనార్ధనరావు, డైరక్టర్ K. రాజు, అధ్యాపక బృందం సన్మానించారు.